

నీట్‌లో ప్రతిభ

- విశాఖ విద్యార్థులకు 322, 304, 360, 442 ర్యాంకులు
- 1000లోపు పాతిక మందికి ర్యాంకులు - పేజీ 6లో..


సూర్యచరణ్ (304 ర్యాంకు)


కిరణ్ రాజాన (360 ర్యాంకు)

వార్ వన్‌సైడ్

కూటమి హవా 64.08 శాతం ఓట్లు సాధన

- వైసీపీకి కేవలం 29.81 శాతం
- కాంగ్రెస్‌కు దక్కింది 1.47 శాతం
- వామపక్షాలకు 0.35%
- ఇతరులకు 4.29 శాతం
- జిల్లాలో పోలైన ఓట్లు 14,24,836
- కూటమి అభ్యర్థులకు లభించిన ఓట్లు 9,13,065
- వైసీపీకి 4,24,747




(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి దుమ్ము రేపింది. ఊహించని మెజారిటీలతో అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కొన్ని నియోజక వర్గాల్లో విజేతలకు లభించిన మెజారిటీ కంటే కూడా వైసీపీ అభ్యర్థులకు తక్కువ ఓట్లు రావడం గమనార్హం. గట్టి పోటీ ఇస్తారనుకున్న అభ్యర్థులు బాగా వెనుకబడిపోయారు. ప్రధానంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు, నియంతృత్వ వైఖరి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, విద్యుత్, ఆర్టీసీ చార్జీల పెంపు, ఇంకా నాసిరకం మద్యం విక్రయాలు... వంటివి వైసీపీని ముంచేశాయి.

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫలితాలు

నియోజకవర్గం	లెక్కించిన ఓట్లు	కూటమి	శాతం	వైసీపీ	శాతం	కాంగ్రెస్+	శాతం	ఇతరులు	శాతం
భీమునిపట్నం	2,78,235	1,76,230	63.34	83,829	30.13	5,147	1.85	13,029	4.68
విశాఖ తూర్పు	2,03,494	1,32,047	64.89	61,170	30,06	3,430	1.69	6,847	3.36
విశాఖ పశ్చిమ	1,51,008	90,085	60.13	54,998	36.83	999	0.66	4,206	2.78
విశాఖ ఉత్తర	1,88,208	1,08,801	57.81	61,267	32.55	4,252	2.26	8,278	4.39
విశాఖ దక్షిణ	1,39,328	97,868	70.24	33,274	23.88	3,940	2.83	4,246	3.04
గాజువాక	2,34,329	1,57,703	67.3	62,468	26.66	3,970	1.69	10,188	4.34
పెందుర్తి	2,30,144	1,49,611	65.01	67,741	29.43	4,224	1.84	8,568	3.72



విశాఖపట్నం జిల్లాలో మొత్తం 14,24,836 ఓట్లు లెక్కింపునకు పరిగణనలోకి తీసుకోగా వాటిలో కూటమి అభ్యర్థులకు 9,13,065 (64.08 శాతం) ఓట్లు లభించాయి. మరో ప్రధాన పార్టీ అయిన వైసీపీకి 4,24,747 (29.81 శాతం) ఓట్లు లభించాయి.

జిల్లాలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటిలో నాలుగు స్థానాలు (భీమిలి, విశాఖ తూర్పు, పశ్చిమ, గాజువాక)లో టీడీపీ అభ్యర్థులు పోటీ చేసి అఖండ విజయం సాధించారు. భీమిలిలో గంటా శ్రీనివాసరావు, తూర్పులో వెలగపూడి రామకృష్ణబాబు, పశ్చిమంలో గణబాబు, గాజువాకలో పల్లా శ్రీనివాసరావు గెలిచారు. పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచి మొదటి స్థానంలో నిలిచారు. ఆ తరువాత స్థానంలో గంటా ... మిగతా 6వ పేజీలో

ఉమ్మడి జిల్లా నుంచి పోటీ తీవ్రం

అమాత్యులు అయ్యేదెవరో?

- రేస్‌లో సీనియర్లు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి...
- రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన పల్లా శ్రీనివాసరావుకు బీసీ కోటాలో అవకాశం?
- మహిళ, ఎస్సీ కోటాలో మంత్రి పదవి ఆశిస్తున్న అనిత
- జనసేన నుంచి 'కొణతాల'కు, బీజేపీ నుంచి విష్ణుకుమార్‌రాజు పేర్లు పరిశీలన
- కేంద్ర మంత్రి పదవికి విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ పేరును పరిశీలనకు తీసుకునే ఛాన్స్ ఉందంటున్న పార్టీ వర్గాలు


అయ్యన్నపాత్రుడు


గంటా శ్రీనివాసరావు


పల్లా శ్రీనివాసరావు


వంగలపూడి అనిత


కొణతాల రామకృష్ణ


విష్ణుకుమార్‌రాజు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు భారీ విజయం సాధించడంతో మంత్రి పదవులకు పోటీ పెరిగింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో సీనియర్ నాయకులు, భారీ మెజారిటీతో గెలిచిన వారు మంత్రి పదవులను ఆశిస్తున్నారు. గెలిచిన వారిలో చాలామంది హ్యాట్రిక్ సాధించిన వారు ఉన్నారు. మరికొందరు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించారు. ఎవరికి వారు సీనియారిటీ, అత్యధిక ఓట్లు, సామాజిక వర్గ ప్రాధాన్యం చూపిస్తూ తమకు అర్హతలు ఉన్నాయని చెబుతున్నారు. ఈసారి మంత్రివర్గంలో కూటమిలో భాగస్వామ్య పార్టీలైన జనసేన, బీజేపీలకు కూడా ప్రాధాన్యం లభించనుంది.

తెలుగుదేశం పార్టీని తీసుకుంటే సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి గతంలో మంత్రులుగా పనిచేశారు. మరోసారి అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నారు. అలాగే వెలగపూడి రామకృష్ణబాబు, పెతకంశెట్టి గణబాబులు నాలుగోసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఈసారి అదృష్టం వరిస్తుందేమోనని భావిస్తున్నారు. ఇక గాజువాక నుంచి పోటీ చేసిన పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలోనే భారీ మెజారిటీతో గెలిచారు. ఆయన పార్టీ విశాఖ నగర అధ్యక్షునిగా పనిచేశారు. వైసీపీ వేధించినా వెనక్కి తగ్గలేదు. ఆఫర్లు ఇచ్చినా ఆశపడలేదు. బీసీ కోటాలో ఆయనకు చంద్రబాబునాయుడు ఈసారి మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అలాగే మహిళ, ఎస్.సి. కోటాలో తనకు పదవి వచ్చే అవకాశం ఉందని పాయకరావుపేట నుంచి గెలిచిన వంగలపూడి అనిత భావిస్తున్నారు.

జనసేన నుంచి

జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లాలో నాలుగు స్థానాలు దక్కించుకుంది. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, పెందుర్తి నుంచి పంచకర్ల రమేశ్‌బాబు, ఎలమంచిలి నుంచి సుందరపు విజయకుమార్ గెలుపొందారు. జనసేనకు లభించే మంత్రి పదవుల్లో ఉత్తరాంధ్ర(విశాఖ)కు ఒకటి కేటాయించే అవకాశం ఉంది. అలా చూస్తే ఈ ముగ్గురిలో కొణతాల రామకృష్ణ సీనియర్. ఆయన గతంలో వైఎస్ హయాంలో మంత్రిగా పనిచేశారు. జనసేనలో ఎన్నికల ముందే చేరినా కీలకంగా ఉన్నారు. ఆయనకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. కాపు సామాజికవర్గం కోటాలో ఉత్తరాంధ్రాకు కనీసం ఒకటైనా కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి ఇస్తారని చెబుతున్నారు. ఈ కోటాలో టీడీపీ నాయకులకు అవకాశం ఇవ్వకపోతే జనసేనకు అయినా ఇవ్వాలని గెలిచినవారు కోరుకుంటున్నారు. బీజేపీ విషయానికి వస్తే విశాఖ ఉత్తరం నుంచి గెలుపొందిన విష్ణుకుమార్‌రాజు సీనియర్. గతంలోను అదే నియోజకవర్గం నుంచి ... మిగతా 6వ పేజీలో



టైకూన్ జంక్షన్ వద్ద జేసీబీతో రోడ్డు బ్లాక్స్ తొలగిస్తున్న దృశ్యం

టైకూన్ జంక్షన్ వద్ద

రోడ్డు బ్లాక్స్ తొలగింపునకు టీడీపీ, జనసేన యత్నం

- ఉన్నతాధికారులకు లేఖ ఇస్తే రెండు, మూడు రోజుల్లో తామే తొలగిస్తామన్న పోలీసులు

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని టైకూన్ హోటల్ జంక్షన్ వద్ద బుధవారం ఉద్రిక్తత ఏర్పడింది. సిరిపురం వైపు నుంచి వీఐపీ రోడ్డులోకి వచ్చే మార్గాన్ని మూసేస్తూ ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటుచేసిన 'బ్లాక్స్'ను తొలగించేందుకు టీడీపీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ, జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల కార్యకర్తలు యత్నించారు. దీంతో ఆ మార్గంలో వెళుతున్న వాహనదారులు చాలామంది ఆ దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడం మొదలుపెట్టారు. చాలాకాలం నుంచి ఇబ్బందిపెడుతున్న సమస్యను పరిష్కారం చూపుతున్నారంటూ వారిని అభినందించారు. ఈ క్రమంలో జంక్షన్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అవడంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అదేదారిలో వెళుతున్న ప్రొక్లెయినర్‌ను మూర్తియాదవ్ ఆపి రోడ్డు బ్లాక్స్‌ను తొలగించాలని అభ్యర్థించారు. అయితే పోలీసులు జోక్యం చేసుకుని వాటిని ... మిగతా 6వ పేజీలో

క్రాస్ ఓటింగ్ తక్కువే

అసెంబ్లీ సెగ్మెంట్లలో కూటమి అభ్యర్థులకు లభించిన ఓట్ల కంటే ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు కాస్త ఎక్కువ రాక

- విశాఖ నార్త్‌లో మాత్రం 12,706 ఓట్లు వ్యత్యాసం
- మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో కొంచెం అటుఇటు
- అభ్యర్థుల మధ్య కుదిరిన సమన్వయం


శ్రీభరత్

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగినప్పుడు ఒక్కొక్కసారి క్రాస్‌ఓటింగ్ భారీగా జరుగుతుంటుంది. ఒకే ఓటరు ఎంపీ అభ్యర్థికి ఒక పార్టీకి, ఎమ్మెల్యే అభ్యర్థికి మరో పార్టీకి వేస్తుంటారు. అలాంటప్పుడు ఎంపీ అభ్యర్థి కంటే అదే పార్టీకి చెందిన అసెంబ్లీ అభ్యర్థికి లేదా అసెంబ్లీ అభ్యర్థి కంటే అదే పార్టీకి చెందిన పార్లమెంటు అభ్యర్థికి ఎక్కువ లేదా తక్కువ ఓట్లు వస్తుంటాయి. ఇలా గతంలో పలుమార్లు జరిగింది. విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గాన్ని పరిశీలిస్తే...2019 ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యేల అభ్యర్థుల కంటే ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్‌కు దాదాపు 70,540 ఓట్లు తక్కువ వచ్చాయి. ఆ ఎన్నికల్లో భరత్ 4,414 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి చెందారు. అయితే ఈ పర్యాయం క్రాస్ ఓటింగ్ ఎటువంటి ప్రభావం చూపలేదు. ఈ దఫా టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్‌కు, లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో కూటమి అభ్యర్థులకు లభించిన ఓట్ల కంటే కాస్త ఎక్కువే వచ్చాయి.

పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లలో కలిపి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు 8,93,884 ఓట్లు కాగా ఎమ్మెల్యే అభ్యర్థులందరికీ కలిపి 8,74,480 ఓట్లు వచ్చాయి. ఎమ్మెల్యే అభ్యర్థుల కంటే శ్రీభరత్‌కు 19,404 ఓట్లు ఎక్కువ వచ్చాయి. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు కంటే శ్రీభరత్‌కు 12,706 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. అయితే ఎస్.కోటలో ఎంపీ అభ్యర్థి కంటే ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారికి 480 ఓట్లు ఎక్కువగా వచ్చాయి.

విశాఖ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో నాలుగుచోట్ల అసెంబ్లీ అభ్యర్థులతో పోల్చితే ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి. మరో మూడుచోట్ల అసెంబ్లీ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు లభించాయి. అవి కూడా రెండు వేలలోపే. గాజువాకలో పార్లమెంటు అభ్యర్థి శ్రీభరత్‌కు 1,55,383 ఓట్లు రాగా, ఎమ్మెల్యేగా ఎన్నికైన టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు 1,57,703 ఓట్లు వచ్చాయి. శ్రీభరత్ కంటే పల్లా శ్రీనివాసరావుకు 2,320 ఓట్లు ఎక్కువ వచ్చాయి. విశాఖ దక్షిణ నియోజక వర్గంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు 97,112 ఓట్లు రాగా, ఎమ్మెల్యేగా విజయం జనసేన అభ్యర్థి సీహెచ్ వంశీకృష్ణశ్రీనివాస్‌కు 97,868 ఓట్లు వచ్చాయి. శ్రీభరత్ కంటే వంశీకృష్ణకు 756 ఓట్లు ఎక్కువ వచ్చాయి. ఎస్.కోట నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు 1,10,546 ఓట్లు రాగా, ఎమ్మెల్యేగా విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి కోళ్ల లలితకుమారికి 1,11,026 ఓట్లు వచ్చాయి. అక్కడ శ్రీభరత్ కంటే లలితకుమారికి 480 ఓట్లు ఎక్కువ వచ్చాయి. భీమిలిలో శ్రీభరత్‌కు 1,79,101 ఓట్లు రాగా, ఎమ్మెల్యేగా గెలిచిన టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 1,76,230 ఓట్లు వచ్చాయి. ఇక్కడ గంటా శ్రీనివాసరావు కంటే శ్రీభరత్‌కు 2,871 ఓట్లు ఎక్కువ వచ్చాయి. విశాఖ తూర్పులో శ్రీభరత్‌కు 1,34,102 ఓట్లు రాగా, ఎమ్మెల్యేగా గెలిచిన టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుకు 1,32,047 ఓట్లు వచ్చాయి. ఇక్కడ శ్రీభరత్‌కు వెలగపూడి కంటే 2,055 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో శ్రీభరత్‌కు 1,21,507 ఓట్లు రాగా, అసెంబ్లీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు (బీజేపీ)కు 1,08,801 ఓట్లు వచ్చాయి. ఇక్కడ మాత్రం ఎమ్మెల్యే కంటే ఎంపీ అభ్యర్థికి 12,706 ఓట్లు ఎక్కువగా పోలయ్యాయి. విశాఖ పశ్చిమలో శ్రీభరత్‌కు 96,133 ఓట్లు ... మిగతా 6వ పేజీలో

పోస్టల్ బ్యాలెట్‌లో శ్రీభరత్‌కు 67.28% ఓట్లు

- బొత్స ఝాన్సీకి 26.28 శాతం
- కూటమి అసెంబ్లీ అభ్యర్థులకు 64.26%, వైసీపీ అభ్యర్థులకు 29.75%

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):

ప్రభుత్వ ఉద్యోగుల్లో మెజారిటీ శాతం ఈ దఫా కూటమి అభ్యర్థులకు ఓటేశారు. విశాఖ పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి టీడీపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్‌కు 67.28 శాతం ఓట్లు లభించగా, ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలోని కూటమి అభ్యర్థులకు 64.26 శాతం వచ్చాయి. పార్లమెంటు నియోజకవర్గానికి పోస్టల్ బ్యాలెట్లు 20,570 వచ్చాయి. అందులో చెల్లినవి 20,188, చెల్లనవి 240 ఓట్లు కాగా నోటాకు 140 మంది ఓటేశారు. చెల్లిన ఓట్లలో కూటమి అభ్యర్థి ఎం.శ్రీభరత్‌కు 13,583 మంది (67.28 శాతం), వైసీపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీకి 5,399 ఓట్లు (26.74 శాతం), కాంగ్రెస్ అభ్యర్థి సత్యారెడ్డికి 837, ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి కేఏ పాల్‌కు 157 ఓట్లు రాగా మిగిలినవి ఇండిపెండెంట్లకు పడ్డాయి. జిల్లాలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌ల పరిధిలో 21,757 ఓట్లు చెల్లినవిగా గుర్తించారు. దీంట్లో కూటమి అభ్యర్థులందరికీ కలిపి 13,982 (64.26 శాతం) రాగా వైసీపీ అభ్యర్థులకు 6,474 ఓట్లు (29.75 శాతం) వచ్చాయి.

భీమిలి సెగ్మెంట్‌లో మొత్తం 4,053 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలవ్వగా టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 2,763 ఓట్లు, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 1,097 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఎ.వెంకటవర్మరాజుకు 74, నోటాకు 33 ఓట్లు వచ్చాయి. విశాఖ తూర్పు నియోజకవర్గంలో మొత్తం చెల్లినవి 3,577 ఓట్లు కాగా టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుకు 2,357, వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు 1109, కాంగ్రెస్ అభ్యర్థి గుత్తుల శ్రీనివాస్‌కు 51 ఓట్లు, నోటాకు 13 ఓట్లు వచ్చాయి. దక్షిణ నియోజకవర్గంలో మొత్తం చెల్లిన ఓట్లు 1,927 కాగా, జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు 1,282 ఓట్లు, వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు 544, కాంగ్రెస్ అభ్యర్థి వాసుపల్లి సంతోష్‌కు 61 ఓట్లు, నోటాకు 17 ఓట్లు వచ్చాయి. ఉత్తర నియోజకవర్గంలో మొత్తం చెల్లిన ఓట్లు 3,212 కాగా బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజుకు 1,673 ఓట్లు, వైసీపీ అభ్యర్థి కేకే రాజుకు 1,121 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి లక్కరాజు రామారావుకు 78 ఓట్లు, నోటాకు 22 ఓట్లు, విశాఖపశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 1780 ఓట్లకు గాను టీడీపీ అభ్యర్థి పి.గణబాబుకు ... మిగతా 6వ పేజీలో

ఎవరు గెలిచినా మీదే గెలుపు డ్రా

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎన్నికల విజేతలను కచ్చితంగా అంచనా వేసిన నలుగురికి బహుమతులు

- లాటరీ ద్వారా విజేతల ఎంపిక
- కశింకోట మండలం నర్సింగబిల్లి గ్రామానికి చెందిన యర్రా రూపాదేవికి ప్రథమ బహుమతి...

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో విజేతలుగా ఎవరు నిలుస్తారో అంచనా వేసిన పాఠకులకు నగదు బహుమతులు అందించేందుకు 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక నిర్వహించిన 'ఎవరు గెలిచినా మీదే గెలుపు' కాంటెస్ట్ డ్రా బుధవారం సాయంత్రం విశాఖపట్నంలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని 15 నియోజకవర్గాల నుంచి వేలాది మంది పాఠకులు కూపన్లు పంపించారు. అందులో సుమారు వెయ్యి మంది వరకూ కూటమి 13, వైసీపీ 2 అసెంబ్లీ నియోజకవర్గాలు గెలుచుకుంటాయని అంచనా వేశారు. ఆ కూపన్ల నుంచి నలుగురు విజేతలను లాటరీ ద్వారా సర్క్యులేషన్ డైరెక్టర్ టి.రామకృష్ణారావు, బ్రాంచ్ మేనేజర్ కె.రామకృష్ణారావు, సిస్టమ్స్ మేనేజర్ ఎం.కిశోర్‌బాబు, న్యూస్ ఎడిటర్ ఎల్.వి.రామాంజనేయులు ఎంపిక చేశారు.

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం నర్సింగబిల్లి గ్రామానికి చెందిన యర్రా రూపాదేవి ప్రథమ బహుమతి, అదే జిల్లా ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి గ్రామానికి చెందిన తెప్పల నరసింగరావు, విశాఖ జిల్లా గోపాలపట్నం ప్రాంతానికి చెందిన పీవీ సత్యనారాయణ, గాజువాక సమీపాన గల వడ్లపూడి ప్రాంతానికి చెందిన ద్రోణాద్రి తాతారావు ద్వితీయ బహుమతి దక్కించుకున్నారు. ప్రథమ బహుమతిగా రూ.పది వేలు, రెండో స్థానంలో నిలిచిన ముగ్గురికి ఐదు వేల రూపాయల చొప్పున అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్క్యులేషన్ విభాగం మేనేజర్ బీవీ సత్యనారాయణ, అడ్వర్టైజ్‌మెంట్ విభాగం మేనేజర్ ఆర్.శ్రీనివాస చక్రవర్తి, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ నాళ్ల ఆదినారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



విశాఖపట్నంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం సాయంత్రం లాటరీ ద్వారా విజేతలను ఎంపిక చేసిన 'ఆంధ్రజ్యోతి' సంస్థ సర్క్యులేషన్ డైరెక్టర్ టి.రామకృష్ణారావు, బ్రాంచ్ మేనేజర్ కె.రామకృష్ణారావు, సిస్టమ్స్ మేనేజర్ ఎం.కిశోర్‌బాబు, సర్క్యులేషన్ ఇన్‌చార్జి సత్యనారాయణ. చిత్రంలో ఇతర సిబ్బంది ఉన్నారు

విష్ణుకుమార్‌రాజుకి అభినందనలు



విష్ణుకుమార్‌రాజుకి పుష్పగుచ్ఛమిస్తున్న అభిమానులు, నాయకులు

సీతమ్మధార, జూన్ 5: ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గనుంచి 46 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజుకి పులువురు అభినందనలు తెలిపారు. సీతమ్మధారలో గల పార్టీ కార్యాలయం వద్దకు అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు.

సీబీఐ మాజీ జేడీకి దక్కని డిపాజిట్

ఉత్తర నియోజకవర్గంలో పోటీ చేసిన ఆయనకు లభించిన ఓట్లు 5,160



లక్ష్మీనారాయణ

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకులు వీవీ లక్ష్మీనారాయణ డిపాజిట్ కోల్పోయారు. ఆయనకు 5,160 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ నియోజకవర్గంలో బీజేపీ, వైసీపీ అభ్యర్థులు తొలి రెండు స్థానాల్లో నిలవగా, ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన వడ్డి శిరీష 5,311 ఓట్లు (ఆమెకు గాజు గ్లాసు గుర్తు కేటాయించరు) సాధించి మూడో స్థానంలో నిలిచారు.లక్ష్మీనారాయణనాలుగో స్థానంలో నిలిచారు.

ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాం

» నార్త్ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

సీతమ్మధార, జూన్ 5: ఎన్నికల్లో వైసీపీ ఓటమికి తమ ఏమరుపాటు కొంత కారణం ఉందని, అయినా ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. సీతమ్మధార పార్టీ కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమిపై విశ్లేషించుకుంటామని, విశాఖ అంటే తనకు ఎంతో ప్రేమ అని, నగర అభివృద్ధి కోసం తన పోరాటం ఆగదన్నారు. గత 25 ఏళ్లుగా తనకు రాజకీయాలు అంటే చాలా ఆసక్తి అని, ఇందులో భాగంగానే ప్రజా సేవ చేసేందుకు ఆరేళ్ల కిందట ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్టు చెప్పారు. కూటమి నాయకులు అధికారం కోసం వారు అవలంభించిన పలు ఆలోచనలు ఎన్నికల్లో ఫలించాయని, దానికి తోడు తమ పార్టీ ఏమరుపాటు ఈ ఓటమికి కారణం అయి ఉండొచ్చని భావిస్తున్నానని పేర్కొన్నారు. కూటమి తరపున గెలిచిన అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. తన వెంట నిలిచిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కూటమికి మరిచిపోలేని విజయం

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ..



మాట్లాడుతున్న గండి బాబ్జీ

డాబాగార్డెన్స్, జూన్ 5: ఈసారి ఎన్నికల్లో కూటమిది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మరిచిపోలేని విజయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు కూటమికి కనీవినీ విధంగా పట్టంకట్టారని, దీనిని చూసి వైసీపీ నాయకులు అర్థం కాని దుస్థితికి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఈ తీర్పును ప్రతి రాజకీయ నాయకుడు ఒక పాఠంగా తీసుకోవాలన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ, అక్కిరెడ్డి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న విశాఖపార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



సంబరాలు జరుపుకుంటున్న కూటమి నాయకులు,కార్యకర్తలు

కూటమి అభ్యర్థుల విజయంపై సంబరాలు

కంచరపాలెం: రాష్ట్రంలో కూటమి ఘన విజయం సాధించడంపై జీవీఎంసీ 56వార్డులో టీడీపీ నాయకులు. కార్యకర్తలు,అభిమానులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ కూటమి క్లీన్‌స్వీప్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.గత ఐదేళ్లుగా దోపిడీకి గురైన రా ష్ట్రం గాడిలో పడాలంటే కేవలం చంద్రబాబు, పవన్, బీజేపీతో సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు కోన రామచంద్రరావు, బాబూరావు, ప్రసాద్, సంతోష్, శంకర్ తదితరలు పాల్గొన్నారు.

పూర్ణామార్కెట్: దక్షిణ నియోజవర్గంలో కూటమి అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ ఘనవిజయం సాధించడంపై బుధవారం 39 వార్డు పరిధిలో పెర్రీ రోడ్డు, కోటవీధి, కన్నెయర్ బెల్ట్ ప్రాంతాల్లో టీడీపీ ముస్లిం మైనారిటీకి చెందిన నాయకుకు లడ్డూభాయ్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా శ్రీభరత్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంపై నాయకులు హర్షం వక్తం చేశారు. శ్రీభరత్ పోర్టు కాలుష్యం నుంచి కాపాడాలని కోరారు.

జగదాంబ కూడలి: నగరంలోని సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు జగదాంబ సాలిపేట వద్ద కార్యాలయంలో ఎంపీగా గెలుపొందిన శ్రీభరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ విజయం, కూటమి సారథులు చంద్రబాబు, వవన్, పురందరేశ్వరిలకు ఎన్నికల్లో భారీ మెజారిటీ రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో అభిమానులు స్వీట్లు పంచారు. సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు వేగిరా ధాకృష్ణ, దుక్కల మూర్తి గణపతి, డి.సత్యనారాయణ, ఎం శ్రీనివాసరావు (పులి), కె. శ్రీనివాసరావు, డి.యోగి, అప్పలరాజు, పూర్ణామార్కెట్ వర్తక సంఘం కార్యదర్శి గంగాడ గోవింద్ పాల్గొన్నారు.



సాలిపేటలో స్వీట్స్ పంచుతున్న ముస్లిం నేతలు

మద్రిపాలెం: రాష్ట్రంలో టీడీపీ కూటమి 164 స్థానాలు సాధించడంతో బుధవారం 53వ వార్డు మద్రిపాలెంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు అధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవం నిర్వహించారు. మాజీ కా ర్పొరేటర్ పొలమరశెట్టి నర్సకుమారి, టీడీపీ వార్డు అధ్యక్షుడు దస్తగిరి, కంచరాన శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న లోకేష్ రెడ్ బుక్ హోర్డింగ్స్

విశాఖపట్నం/ మద్రిపాలెం, జూన్ 5 : ఎన్నికల్లో టీడీపీ కూటమి 164 సీట్లు సాధించి చరిత్ర సృష్టించడంతో టీడీపీ వీరాభిమాని ప్రముఖ అవుట్‌డోర్ ప్రచార సంస్థ ఫోర్‌సైట్స్ అధినేత అడుసుమిల్లి సురేంద్ర నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో రెడ్‌బుక్‌తో ఉన్న నారాలోకేశ్ ఫొటోతో భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు. ఎంతో ఆక ర్షణీయంగా అర్థవంతంగా ఉన్న హోర్డింగ్స్ ఆయా రహదారుల్లో రాకపోకలు సాగిస్తు న్నవారిని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.



మద్రిపాలెం సమీపంలో ఏర్పాటు చేసి హోర్డింగ్

అరాచక పాలనపై ప్రజలు రాసిన స్క్రిప్ట్ ఇది

» జగన్ ఓటమిపై జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

సీతంపేట, జూన్ 5: మీ బిడ్డ మంచి చేస్తే ఓటు వేయాలని కోరిన ముఖ్యమంత్రి జగన్‌కు.. ఆయన పాలనలో మేలు చేకూరకపోవడంతో ప్రజంతా ఆయనను ప్రతిపతిపక్షంలో కూర్చోవడానికి కూడా అనర్హుడిగా తీర్పు ఇచ్చి తగిన గుణపాఠం చెప్పారని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఎద్దేశా చేశారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. సిద్ధం పేరిట రూ.700 కోట్ల ఖర్చుతో హడావుడి చేసి చివరికి వైసీపీ నేతలు చతికిలపడ్డారన్నారు. ఇది.. దేవుడి రాసిన స్క్రిప్ట్ రాసిన స్క్రిప్ట్ కాదని.. వైసీపీ పాలనలో అరాచకాలకు బలైన ప్రజలు రాసిన స్క్రిప్ట్ ఆయన విమర్శించారు. ఒక్క ఛాన్స్ అని జగన్‌ను గద్దెనెక్కిస్తే.. కొండలు.. వాగులు.. గుంటలు.. భూములు కబ్జా చేశారన్నారు. ప్రజలను మోసం చేశారని అన్నారు. ఓట్లు వేసిన ప్రజలను హింసిస్తే ఏం జరుగుతుందో ఈసారి ఫలితాలు చూసి తెలుసుకోవాలన్నారు. వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేశారన్నారు. తమ అధినేత పవన్ కల్యాణ్‌ని కష్టపెట్టిన చోట వైసీపీకి సరైన గుణపాఠం చెప్పామన్నారు. రైతులకు ఇబ్బంది పెట్టే లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసే దిశగా అ డుగులు వేస్తామన్నారు. ఉత్తరాంధ్రలో అసైన్డ్ భూ మాఫియాకి డాన్ సీఎస్ జవహర్ రెడ్డిపైనా విచారణ జరిపిస్తామన్నారు. బినామీలు అందరి సంగతి తెలుస్తామని ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మూర్తియాదవ్



అవగాహన ర్యాలీలో డీఆర్ఎం, రైల్వే అధికారులు



అక్కయ్యపాలెంలో మొక్కలు నాటుతున్న ఆర్‌జేడీ, డీఈవోలు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

» డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

» ఘనంగా పర్యావరణ దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 5: వాల్తేరు రైల్వేలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం డివిజనల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్టేషన్‌లో ప్రయాణికులకు క్లాత్ బ్యాగ్‌లను పంపిణీ చేసి, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ సహజ వనరులను సంరక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రత్యేక అతిథిగా హాజరైన కృష్ణా విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి సుంకరి రామకృష్ణారావు ప ర్యావరణంపై ప్రసంగించారు. రైల్వే అధికారులతోపాటు జేఎన్‌టీయూ, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, ఆర్‌జీయుకేటీ మాజీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ పాల్గొన్నారు.

కంచరపాలెం: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విశాఖపట్టణం పి.చిన్నారావు, స్టీల్‌ప్లాంట్ ఎల్&డీ సెంటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సోమయాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో డా.బీవీ. లక్ష్మణరావు, జేపీ రెడ్డి, దామోదర్, ప్రశాంతి, ప్రసాదరావుపాల్గొన్నారు.

జ్ఞానాపురం: స్థానిక సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి కె.మాణిక్యకుమారి సమక్షంలో విద్యార్థులు ఆవరణలో మొక్కలు నాటారు.

మురళీనగర్; 50వవార్డులోని వాకర్స్‌క్లబ్ సభ్యులు అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు శ్రమదానం చేసి పార్కుని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్లారాజు, కోశాధికారి జె.కూర్మారావు, ఉపాధ్యక్షుడు ఎ.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మానవ సేవే మాధవసేవ అసోసియేషన్ అధ్వర్యంలో మాధవధార కొండపైన ఆలయంలో చింత, వేప తదితర విత్తనాల బాల్స్ నాటారు. ఎస్. వరప్రసాద్, సభ్యులు ఉన్నారు.

సీతమ్మధార: ప్లాస్టిక్ రహిత ప్రపంచం కోసం కృషి చేస్తామంటూ విద్యార్థులతో సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని ఎన్ఎంసీహెచ్ జీవీఎంసీ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

అక్కయ్యపాలెం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్‌జేడీ బి.విజయభాస్కర్, డీఈఓ చంద్రకళ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాటారు. సమగ్ర శిక్ష పీవో శ్రీనివాసరావు, ఎంఈఓ రామారావు, బాలమణి, సెక్టార్ ఆఫీసర్లు గీత,లక్ష్మీ,అప్పలనాయుడు,భవిత కేంద్రం టీచర్లు జగదాంబ,శారద పాల్గొన్నారు.



కంచరపాలెం కెమికల్ కళాశాలలో..

సీతంపేట: పర్యావరణాన్ని కాపాడకుంటే మానవ జాతి మనుగడకే ప్రమాదమని నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వపు వైస్ చాన్సలర్ ఆచార్య వి.బాలమోహన్ దాస్ పేర్కొన్నారు. సీతంపేట రాజేంద్రనగర్‌లో ఓ కళాశాలలో సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై కవి సమ్మేళనం కార్యక్రమాని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ గాలి, నేల, నీటిని కలుషితం చేస్తున్నామన్నారు.

వైఎస్సార్ వ్యూపాయింట్ పేరు మార్పు

విశాలాక్షినగర్, జూన్ 5 : జీవీఎంసీ 9వ వార్డు సీతకొండ మలుపు ప్రాంతాన్ని గత ప్రభుత్వం వైఎస్సార్ వ్యూ పాయింట్‌గా మార్పు చేస్తూ బ్లాక్ స్టోన్‌పై బోర్డు ఏర్పాటు చేసింది. దీన్ని అప్పట్లో టీడీపీ, బీజేపీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించాయి. నాటి వైసీపీ ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా వైఎస్సార్ వ్యూపాయింట్ అంటూ నామకరణం చేసింది. తాజాగా కూటమి అధికారంలోకి రావడంతో కొందరు యువకులు అక్కడ అబ్దుల్ కలాం వ్యూపాయింట్ అంటూ ఫ్లెక్సీ అతికించారు. వైఎస్సార్ పేరును తొలగించి అబ్దుల్ కలాం అంటూ పెయింట్‌తో లెటర్స్ రాశారు. వ్యూ పాయింట్‌కి వచ్చిన సందర్శకులు ఈ విషయమై ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారు.



బోర్డుకి అబ్దుల్ కలాం పేరు ఉన్న ఫ్లెక్సీ

విశాఖ నేతలకు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీలు

» విశాఖలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు 5,04,247 ఓట్ల మెజారిటీ

» గాజువాకలో పల్లా శ్రీనివాస్‌కు 95,235 మెజారిటీ

» భీమిలిలో గంటా శ్రీనివాసరావుకు 92,401...



ఎం.శ్రీభరత్



పల్లా శ్రీనివాసరావు



గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ టీడీపీ అభ్యర్థులు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీలు సాధించి రికార్డు సృష్టించారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ తన సమీప వైసీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మీపై 5,04,247 ఓట్ల మెజారిటీతో గెలిచారు. శ్రీభరత్‌కు 9,07,467 ఓట్లు రాగా, ఝాన్సీలక్ష్మికి 4,03,220 ఓట్లు లభించాయి.

అసెంబ్లీ విషయానికి వస్తే గాజువాక టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలో అందరి కంటే ఎక్కువ మెజారిటీ తెచ్చుకున్నారు. ఆయన 95,235 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై గెలిచారు. పల్లాకు 1,57,703 ఓట్లు రాగా అమర్‌కు 62,468 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ తరువాత అధిక మెజారిటీ వచ్చిన వారిలో భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు రెండో స్థానంలో నిలిచారు. ఆయనకు 92,401 ఓట్ల మెజారిటీ లభించింది. గంటాకు 1,76,230 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 83,829 ఓట్లు వచ్చాయి.

వార్ వన్ సైడ్

... 5వ పేజీ తరువాయి

ఉన్నారు. మరో రెండు స్థానాలు (విశాఖ దక్షిణం, పెందుర్తి)లో జనసేన అభ్యర్థులు పోటీ విజయం దక్కించుకున్నారు. విశాఖ ఉత్తర నియోజక వర్గం నుంచి బీజేపీ పోటీ చేసి ఆ సీటును తన ఖాతాలో వేసుకుంది. కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి పోటీ చేశాయి. విశాఖ పశ్చిమ నుంచి సీపీఐ అభ్యర్థి విమల, గాజువాక నుంచి సీపీఎం నుంచి జగ్గునాయుడు పోటీ చేసి ఓడిపోయారు. మిగిలిన ఐదు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసి ఒక్కరు కూడా పది వేల ఓట్లు సాధించలేకపోయారు. అంతా కలిసి 20,993 ఓట్లను తెచ్చుకున్నారు. స్వతంత్రులు అంతా కలిసి 61,062 ఓట్లను సాధించారు.

భీమిలిలో గంటాకు 63.34 శాతం

భీమిలి నియోజక వర్గంలో తెలుగుదేశం అభ్యర్థి గంటా శ్రీనివాసరావు రాష్ట్రంలో అధిక మెజారిటీతో గెలిచిన అభ్యర్థిగా రెండో స్థానంలో నిలిచారు. ఇక్కడ అధికారులు 2,78,235 ఓట్లను లెక్కించగా అందులో గంటా శ్రీనివాసరావుకు 1,76,230 ఓట్లు (63.34 శాతం) లభించాయి. అధికార పార్టీ వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 83,829 ఓట్లు (30.13 శాతం) దక్కించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి 5,147 ఓట్లు (1.85 శాతం) తెచ్చుకున్నారు. ఇతరులకు 13,029 ఓట్లు వచ్చాయి.

వెలగపూడికి 64.89 శాతం

విశాఖ తూర్పు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు విజయం సాధించారు. ఇక్కడ అధికారులు 2,03,494 ఓట్లు లెక్కింపునకు తీసుకోగా అందులో 64.89 శాతం అంటే 1,32,047 ఓట్లు వెలగపూడికి వచ్చాయి. వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు 61,170 ఓట్లు (30.06 శాతం) లభించాయి. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి 3,430 (1.69 శాతం), ఇతరులకు 6,847 ఓట్లు పడ్డాయి.

గణబాబుకు 60.13%

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పెతకంశెట్టి గణబాబు గెలిచారు. ఇక్కడ అధికారులు 1,51,008 ఓట్లు లెక్కించగా అందులో 60.13 శాతం ఓట్లు అంటే 90,805 గణబాబుకు లభించాయి. వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు 36.83 శాతం అంటే 54,998 ఓట్లు దక్కాయి. ఇక్కడ సీపీఐ నుంచి విమల పోటీ చేసి 999 ఓట్లు సాధించారు. ఇతరులకు 4,206 ఓట్లు వచ్చాయి.

'నార్త్'లో విష్ణుకుమార్‌రాజుకు 57.81 శాతం ఓట్లు

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా బీజేపీ నుంచి పి.విష్ణుకుమార్‌రాజు పోటీ చేసి విజయం సాధించారు. అధికారులు ఇక్కడ 1,88,208 ఓట్లను లెక్కించగా అందులో విష్ణుకుమార్‌రాజుకు 1,08,801 ఓట్లు (57.81 శాతం) లభించాయి. వైసీపీ అభ్యర్థి కేకే రాజుకు 61,267 ఓట్లు (32.55 శాతం) దక్కాయి. ఇదే నియోజకవర్గం నుంచి జైభారత్ నేషనల్ పార్టీ తరఫున మాజీ సీబీఐ అధికారి వీవీ లక్ష్మీనారాయణ పోటీ చేసి 5,160 (2.74 శాతం) ఓట్లు తెచ్చుకున్నారు. కాంగ్రెస్‌కు 4,252 ఓట్లు, ఇతరులకు 8,278 ఓట్లు లభించాయి.

వంశీకృష్ణకు 70.24%

విశాఖ దక్షిణంలో కూటమి అభ్యర్థిగా జనసేన నుంచి వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ పోటీ చేసి గెలిచారు. ఇక్కడ అధికారులు 1,39,328 ఓట్లు లెక్కింపునకు తీసుకోగా వంశీకి 70.24 శాతం అంటే 97,868 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేశ్‌కుమార్‌కు 33,274 ఓట్లు (23.88 శాతం) దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 3,940, ఇతరులకు 4,246 ఓట్లు వచ్చాయి.

పల్లాకు భారీ మెజారిటీ

గాజువాకలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ 95,235 ఓట్లతో గెలిచి రికార్డు సృష్టించారు. ఇక్కడ అధికారులు 2,34,329 ఓట్లు లెక్కించగా అందులో 67.3 శాతం అంటే 1,57,703 ఓట్లు పల్లా శ్రీనివాసరావుకు లభించాయి. వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు 62,468 ఓట్లు (26.66 శాతం), సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడుకు 1.69 శాతం అంటే 3,970 ఓట్లు వచ్చాయి. ఇతరులకు 10,188 ఓట్లు పడ్డాయి.

పెందుర్తిలో పంచకర్లకు 65.01 శాతం ఓట్లు

పెందుర్తిలో కూటమి అభ్యర్థిగా జనసేన నుంచి పంచకర్ల రమేశ్‌బాబు పోటీ చేసి గెలిచారు. ఇక్కడ అధికారులు 2,30,144 ఓట్లు లెక్కించగా అందులో 65.01 శాతం ఓట్లు అంటే 1,49,611 ఓట్లు పంచకర్లకు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్‌కు 67,741 (29.43 శాతం) ఓట్లు దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 4,224 ఓట్లు, ఇతరులకు 8,568 ఓట్లు వచ్చాయి.

అమాత్యులు అయ్యేదెవరో?

... 5వ పేజీ తరువాయి

గెలిచారు. చంద్రబాబునాయుడుకు సన్నిహితులు. బీజేపీ కోటాలో ఆయనకు ఛాన్స్ వస్తుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

కేంద్ర మంత్రిగా శ్రీభరత్?

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 16 పార్లమెంటు స్థానాలను గెలుచుకుంది. బీజేపీకి మూడు, జనసేనకు రెండు దక్కాయి. మిగిలిన నాలుగింటిలో వైసీపీ గెలిచింది. ఎన్‌డీఏ భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వంలో చేరబోతోంది. బుధవారం సాయంత్రం ఢిల్లీలో జరిగిన ఎన్‌డీఏ పక్షాల సమావేశానికి తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్గంలో చేరికపై చర్చ వచ్చినట్టు తెలిసింది. లోక్‌సభ స్పీకర్ పదవితో పాటు, రవాణా, గ్రామీణాభివృద్ధి, జలశక్తి, ఆరోగ్య శాఖలు కోరినట్టు ప్రచారం జరుగుతోంది. టీడీపీ అడిగిన శాఖలు లభిస్తే...అందులో రవాణా శాఖను విశాఖ ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిచిన శ్రీభరత్‌కు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. తొలిసారే పార్లమెంటుకు ఎన్నికైనా ...విద్యావంతుడు కావడంతో ఆయన పేరును పరిశీలనకు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

క్రాస్ ఓటింగ్ తక్కువే

... 5వ పేజీ తరువాయి

రాగా టీడీపీ తరఫున గెలిచిన అసెంబ్లీ అభ్యర్థి గణబాబుకు 90,805 ఓట్లు వచ్చాయి. ఇక్కడ కూడా ఎమ్మెల్యే కంటే ఎంపీ అభ్యర్థికి 5,328 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. సహజంగా ఎంపీ అభ్యర్థి కంటే ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎక్కువగా ఓట్లు వస్తుంటాయి. ఈ పర్యాయం విశాఖలో సీన్ రివర్స్ అయి ఎమ్మెల్యేల కంటే ఎంపీ శ్రీభరత్‌కు 19,404 ఓట్లు ఎక్కువగా వచ్చాయి.

నీట్‌లో ప్రతిభ

- విశాఖ విద్యార్థులకు 322, 304, 360, 442 ర్యాంకులు

-1000లోపు పాతిక మందికి ర్యాంకులు

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన (నీట్-2024) పరీక్షలో విశాఖ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. నగరంలోని కార్పొరేట్ కళాశాలల్లో చదువుకున్న పలువురు విద్యార్థులు 500లోపు ర్యాంకులు సాధించారు. సుమారు పాతిక మంది వరకు 1000లోపు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. నగరంలో చదువుకుంటున్న ఎస్.పావని 322వ ర్యాంకు, డి.సూర్యచరణ్ 304, కిరణ్ రాజాన 360, జి.కిషోర్ 442, జి.రిజయ 528, బి.జయదీప్ 570, జె.మారుతి 623, ఆకాష్‌వర్మ 642, డి.శరణ్య 704, పార్థు 872వ ర్యాంకు సాధించారు. ఇంకా రెండు వేల ర్యాంకులోపు 100 మంది, రెండు నుంచి మూడు వేల ర్యాంకు మధ్య రెండు వందల మంది వరకూ ర్యాంకుల సాధించారు. నగరంలో శ్రీచైతన్య, నారాయణ, శ్రీవిశ్వ, ఆకాష్ తదితర కార్పొరేట్ సంస్థలలో చదివిన సుమారు ఐదారు వందల మంది మంచి ర్యాంకులు సాధించారని ఒక కార్పొరేట్ విద్యా సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపారు.

నీట్ ఫలితాలలో శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి

సీతంపేట, జూన్ 5: వైద్య విద్యకు సంబంధించి నీట్- 2024 ఫలితాల్లో శ్రీవిశ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ కళాశాల విద్యార్థులు కె.అభిషేక్ సూర్య 695 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 1686 ర్యాంక్, ఎం.శ్రావణి 690 మార్కులతో 1628 ర్యాంక్ సాధించినట్టు కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో 2000లోపు 2 ర్యాంకులు, 5000 లోపు 10 ర్యాంకులు, 10వేల లోపు 20 ర్యాంకులు, 120 మంది పైగా మెడికల్ సీట్స్ పొందే ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారన్నారు. 600 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 31 మంది ఉన్నారని తెలిపారు. నీట్ 2024 ఫలితాలలో అత్యంత ప్రతిభ చూపారని శ్రీవిశ్వ విద్యా సంస్థల చైర్మన్ ధర్మరాజు, డైరెక్టర్ పి.సూర్యనారాయణలు ఈ ఘనత సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక సిబ్బందిని అభినందించారు.



ర్యాంకర్లు మావూరి శ్రావణి అభిషేక్ సూర్య

టైకూన్ జంక్షన్ వద్ద రోడ్డు బ్లాక్స్ తొలగింపునకు టీడీపీ, జనసేన యత్నం

... 5వ పేజీ తరువాయి

రోడ్డుపక్కన పెట్టి వదిలేస్తే ప్రమాదాలు జరుగుతాయని, ట్రాఫిక్ లేనప్పుడు తామే తొలగిస్తామని చెప్పారు. అందుకు ముందుగా పోలీస్ ఉన్నతాధికారులకు లేఖ ఇవ్వాలని టీడీపీ, జనసేన నేతలకు సూచించారు. పవన్‌కల్యాణ్ వారాహియాత్రకు నగరానికి వచ్చినప్పుడు ఈ రోడ్డు బ్లాక్స్‌ను తొలగించాలని డిమాండ్ చేశారని, సీపీకి వినతిపత్రం కూడా అందజేశామని మూర్తియాదవ్ గుర్తుచేశారు. ఇప్పుడు అలా ఉండదని లేఖ ఇస్తే తామే తొలగిస్తామని పోలీసులు చెప్పడంతో సరేనంటూ...వారంతా వెనుతిరిగారు. ఆ తర్వాత పోలీసులు తాత్కాలిక బారికేడ్లతో జంక్షన్‌ను మూసివేయించారు. రెండు, మూడు రోజుల్లో వాటిని తొలగిస్తామని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌లో శ్రీభరత్‌కు 67.28% ఓట్లు

... 5వ పేజీ తరువాయి

1,099, వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనందకుమార్‌కు 623 ఓట్లు, సీపీఐ అభ్యర్థి అత్తిలి విమలకు 18 ఓట్లు, నోటాకు 16 ఓట్లు వచ్చాయి. అలాగే గాజువాకలో మొత్తం చెల్లిన ఓట్లు 3,307 కాగా, టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు 2,166 ఓట్లు, వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాత్‌కు 939, సీపీఎం అభ్యర్థి ఎం.జగ్గునాయుడుకు 139, నోటాకు 28 ఓట్లు వచ్చాయి. పెందుర్తిలో 3,901 ఓట్లు చెల్లగా...జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబుకు 2,692 ఓట్లు, వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్‌కు 1041, కాంగ్రెస్ అభ్యర్థి పిరిడి భగత్‌కు 96, నోటాకు 40 ఓట్లు వచ్చాయి.

‘పశ్చిమ’లో బూత్‌ల వారీగా పోలైన ఓట్లు


గణబాబు ఆనంద్‌కుమార్

మల్కాపురం, జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పి.గణబాబు సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌పై 35,184 ఓట్ల గెలుపొందారు. ఈ క్రమంలో నియోజక వర్గంలోని 58 నుంచి 61 వార్డుల పరిధిలో బూత్‌ల వారీగా వారికి నమోదైన ఓట్ల వివరాలిలా ఉన్నాయి.

58వ వార్డులో: ఇక్కడి 73వ నంబర్ బూత్‌లో వైసీపీకి 456 ఓట్లు, టీడీపీకి 273 ఓట్లు, 74వ నంబర్ బూత్‌లో వైసీపీకి 620, టీడీపీకి 273 ఓట్లు, 75వ బూత్‌లో వైసీపీకి 398, టీడీపీకి 504, 76వ బూత్‌లో వైసీపీకి 308, టీడీపీకి 422, 97వ బూత్‌లో వైసీపీకి 241, టీడీపీకి 334, 98వ బూత్‌లో వైసీపీకి 293, టీడీపీకి 371 ఓట్లు వచ్చాయి. అలాగే 100వ నంబర్ బూత్‌లో వైసీపీకి 222 ఓట్లు, టీడీపీకీ 576, 101వ బూత్‌లో వైసీపీకి 277, టీడీపీకి 427, 102వ బూత్‌లో వైసీపీకే 388, టీడీపీకే 448, 103వ బూత్‌లో వైసీపీకే 288, టీడీపీకే 457 ఓట్లు, 104వ బూత్‌లో వైసీపీకే 137, టీడీపీకి 316, 105వ బూత్‌లో వైసీపీకే 244, టీడీపీకే 270, 107వ బూత్‌లో వైసీపీకే 437, టీడీపీకి 597, 108వ బూత్‌లో వైసీపీకే 347, టీడీపీకి 399 ఓట్లు లభ్యమయ్యాయి.

59వ వార్డులో: ఇక్కడి 77వ నంబర్ బూత్‌లో వైసీపీకి 324, టీడీపీకి 646 ఓట్లు, 78వ బూత్‌లో వైసీపీకి 356, టీడీపీకి 477, 79వ బూత్‌లో వైసీపీకి 283, టీడీపీకి 384, 80వ బూత్‌లో వైసీపీకి 268, టీడీపీకి 464 ఓట్లు, 81వ బూత్‌లో వైసీపీకి 303, టీడీపీకి 403, 82వ బూత్‌లో వైసీపీకి 256, టీడీపీకి 438, 83వ బూత్‌లో వైసీపీకి 279, టీడీపీకకి 495 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా 84వ బూత్‌లో వైసీపీకి 304, టీడీపీకి 255 ఓట్లు, 85వ బూత్‌లో వైసీపీకి 199, టీడీపీకి 396, 86వ బూత్‌లో వైసీపీకి 370, టీడీపీకి 452, 87వ బూత్‌లో వైసీపీకి 238, టీడీపీకి 497, 88వ బూత్‌లో వైసీపీకి 420, టీడీపీకి 520 ఓట్లు వచ్చాయి కాగా 90వ నంబర్ బూత్‌లో వైసీపీకి 338, టీడీపీకి 307 ఓట్లు, 91వ బూత్‌లో వైసీపీకి 292, టీడీపీకి 403, 92వ బూత్‌లో వైసీపీకి 344, టీడీపీకి 436, 93వ బూత్‌లో వైసీపీకి 299, టీడీపీకి 352, 94వ బూత్‌లో వైసీపీకి 155, టీడీపీకి 176 ఓట్లు వచ్చాయి.

60వ వార్డులో: ఇక్కడి 89వ నంబర్ బూత్‌లో వైసీపీకి 309, టీడీపీకి 471 ఓట్లు, 95వ బూత్‌లో వైసీపీకి 309, టీడీపీకి 323, 96వ బూత్‌లో వైసీపీకి 307, టీడీపీకి 323, 99వ బూత్‌లో వైసీపీకి 205, టీడీపీకి 408, 106వ బూత్‌లో వైసీపీకి 287, టీడీపీకి 496, 106వ బూత్‌లో వైసీపీకి 287, టీడీపీకి 496, 109వ బూత్‌లో వైసీపీకి 145, టీడీపీకి 304 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా 110వ బూత్‌లో వైసీపీకి 221, టీడీపీకి 316, 111వ బూత్‌లో వైసీపీకి 121 ఓట్లు, టీడీపీకి 274, 111ఏ బూత్‌లో వైసీపీకి 192, టీడీపీకి 305, 112వ బూత్‌లో వైసీపీకి 249, టీడీపీకి 441, 113వ బూత్‌లో వైసీపీకి 246, టీడీపీకి 395 ఓట్లు వచ్చాయి. 114వ నంబర్ బూత్‌లో వైసీపీకి 421, టీడీపీకి 451 ఓట్లు, 115వ బూత్‌లో వైసీపీకి 354, టీడీపీకి 331, 116వ బూత్‌లో వైసీపీకి 243, టీడీపీకి 337, 117వ బూత్‌లో వైసీపీకి 363, టీడీపీకి 407, 122వ బూత్‌లో వైసీపీకి 378, టీడీపీకి 537 ఓట్లు లభ్యమయ్యాయి.

61వ వార్డులో: ఇక్కడి 118వ నంబర్ బూత్‌లో వైసీపీకి 160, టీడీపీకి 364 ఓట్లు, 127వ బూత్‌లో వైసీపీకి 349, టీడీపీకి 420, 128వ బూత్‌లో వైసీపీకి 222, టీడీపీకి 413, 129వ బూత్‌లో వైసీపీకి 408, టీడీపీకి 407, 131వ బూత్‌లో వైసీపీకి 229, టీడీపీకి 342, 132వ బూత్‌లో వైసీపీకి 224, టీడీపీకి 268, 133వ బూత్‌లో వైసీపీకి 299, టీడీపీకి 427, 134వ బూత్‌లో వైసీపీకి 186, టీడీపీకి 309 ఓట్లు పోలయ్యాయి. అలాగే 135వ బూత్‌లో వైసీపీకి 234, టీడీపీకి 498 ఓట్లు, 136వ బూత్‌లో వైసీపీకి 304, టీడీపీకి 418, 137వ బూత్‌లో వైసీపీకి 282, టీడీపీకి 418, 138వ బూత్‌లో వైసీపీకి 296, టీడీపీకి 473, 139వ బూత్‌లో వైసీపీకి 355, టీడీపీకి 526, 140వ బూత్‌లో వైసీపీకి 285, టీడీపీకి 296, 141వ నంబర్ బూత్‌లో వైసీపీకి 185, టీడీపీకి 321 ఓట్లు లభించాయి.

‘గాజువాక’లో వార్డుల వారీగా ఓట్లు ఎలా వచ్చాయంటే..


పల్లా శ్రీనివాసరావు గుడివాడ అమర్‌నాథ్

గాజువాక, జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు సమీప ప్రత్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌పై 95,235 ఓట్ల మెజారిటీని సాధించి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. కాగా కౌంటింగ్ ప్రారంభమైన తొలి రౌండు నుంచి 22వ రౌండు వరకు టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ముందంజలో ఉన్నారు. 86వ వార్డులో అత్యధికంగా 7,550 ఓట్ల మెజారిటీని పల్లా సాధించారు. నియోజకవర్గంలోని 19 వార్డులకు సంబంధించి టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు వచ్చిన వివరాలిలా ఉన్నాయి.

వార్డు	పల్లా (టీడీపీ)	అమర్‌నాథ్ (వైసీపీ)	మెజారిటీ
64	10411	3563	6848
65	9119	3108	6011
66	6852	3280	3582
67	8654	2841	5813
68	7824	4386	3438
69	8323	5129	3194
70	8884	2945	5939
71	9620	3458	6162
72	8142	2558	5384
73	8727	2581	6146
74	9070	3383	5687
75	8920	4236	4684
76	7530	3072	4458
78	2232	1248	984
79	4323	1397	2926
85	10731	3239	7492
86	12161	4611	7550
87	10528	4959	5569
88	3526	1335	2191
పోస్టల్ బ్యాలెట్	2116	939	1177
మొత్తం	155587	61.529	95.235

వైసీపీ వార్డుల్లో టీడీపీ హవా..

గాజువాక, జూన్ 5: గాజువాక నియోజకవర్గంలో ఓట్ల సరళిని పరిశీలిస్తే వైసీపీ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో సైతం ఊహించన రీతిలో ఆ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ కంటే టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మూడు నుంచి నాలుగు వేల వరకు మెజారిటీ సాధించారు. నియోజకవర్గంలో వైసీపీకి సిట్టింగ్ ఎమ్మెల్యే, సగానికి పైగా వార్డుల్లో ఆ పార్టీ కార్పొరేటర్లు ఉన్నప్పటికీ ఓటర్లు తెలుగుదేశం పార్టీ వైపే మొగ్గు చూపడం చర్చనీయాంశంగా మారింది. గాజువాక నియోజకవర్గంలోని 19 వార్డుల్లో వైసీపీకి ఏడు మంది, టీడీపీకి తొమ్మిది మంది, వామపక్షాల తరపున ఇద్దరు, జనసేన పార్టీకి ఒకరు చొప్పున కార్పొరేటర్లు ఉన్నారు. కాగా అమర్‌నాథ్ విజయం కోసం ఎమ్మెల్యేతో పాటు ముఖ్య నాయకులు, కేడర్ ప్రచారం చేసినా ఆయనకు ఓటమి తప్పలేదు. ఆఖరికి వైసీపీ ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేటర్ల వార్డుల్లోనే టీడీపీకి అత్యధికంగా ఓట్లు వచ్చాయి.

సొంత వార్డులోనూ గుడివాడకు చుక్కెదురు..

అక్కిరెడ్డిపాలెం: వైసీపీ గాజువాక అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీ ఓట్ల తేడాతో ఓటమి చవిచూసిన గుడివాడ అమర్‌నాథ్‌కు సొంత వార్డు అయిన 68లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అందుకు నిదర్శనంగా సార్వత్రిక ఎన్నికల్లో అయనకు వచ్చిన ఓట్లనే పేర్కొనవచ్చు. 2021 మార్చిలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో అమర్‌నాథ్ వదిన గుడివాడ అనూష 68వ వార్డు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అలాంటి సొంత వార్డులో అమర్‌నాథ్‌కు ఓట్ల శాతం తగ్గడం శోచనీయం. ఈ వార్డులో 12,963 ఓట్లు పోలవ్వగా.. టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు 7,824, అమర్‌నాథ్‌కు 4,386 ఓట్లు మాత్రమే వచ్చాయి. అమర్‌నాథ్ సొంత వార్డులో పల్లాకు 3,438 ఓట్ల మెజారిటి రావడం పట్ల కూటమి నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పంచకర్ల రమేశ్‌బాబుకు భారీ మెజారిటీ



పెందుర్తి, జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యేగా పంచకర్ల రమేశ్‌బాబు అత్యధిక మెజారిటీ ఓట్లు సాధించి ఉమ్మడి జిల్లాలో మూడో స్థానంలో నిలిచారు. గాజువాక నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు 95,235 ఓట్ల మెజారిటీ, భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు 92,401 ఓట్ల మెజారిటీ రాగా పంచకర్ల 81,870 ఓట్ల మెజారిటీ సాధించి మూడో నిలవడం విశేషం. నియోజకవర్గం ఏర్పడిన 46 ఏళ్లలో జరిగిన పది ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థికి దక్కని అత్యధిక మెజారిటీని ఆయన సాధించడం రికార్డుగా పేర్కొనవచ్చు. ఓట్ల లెక్కింపు జరిగిన 22 రౌండ్లలోనూ ఆయన జోరు కొనసాగింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ పంచకర్ల అత్యధిక మెజారిటీని సాధించారు.

నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య హవా


జి.రిజియ, బి.జయదీప్, జె.మారుతి

విశాఖపట్నం, జూన్ 5 : నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య మెడికల్ అకాడమీ విద్యార్థులు తమ హవా కొనసాగించారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో ఎస్. పావని 322వ ర్యాంక్, జి. రిజియ 528, బి. జయదీప్ 570, జె. మారుతి 623, ఎన్. ఆకార్ష్‌వర్మ 642, జె. దీక్షితసాయి 1012, టి. రెష్మిత 1099, జె. నాగకార్తీక్ 1677, వై. సాయిశృతి 1811, సీహెచ్ వేదాంత సంతోష్ 2156వ ర్యాంక్ సాధించారు. అలాగే 438 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కేవీ రమణ మాట్లాడుతూ విద్యార్థులు అపూర్వ విజయం సాధించడంలో దోహదపడిన డీన్స్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

నీట్ ఫలితాల్లో నారాయణ విజయకేతనం



ర్యాంకర్లతో డీజీఎం హనుమంతరావు, డీన్ రామలింగేశ్వరరావు

విశాఖపట్నం, జూన్ 5 : నీట్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు మరోసారి విజయకేతనం ఎగురవేసినట్టు ఆ సంస్థ డీజీఎం హనుమంతరావు, డీన్ జి. రామలింగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. 22 ఏళ్లుగా విశాఖపట్నంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలపై ఉంచిన నారాయణ అదే పంథాను కొనసాగిస్తూ ఈఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించిందని చెప్పారు. నీట్ 2024 ఆలిండియా ఫలితాల్లో వివిధ కేటగిరీల్లో విశాఖపట్నం నారాయణ విద్యార్థులు దేసిన సూర్యచరణ్ 304వ ర్యాంకు, కిరణ్ రాజాన 360వ ర్యాంకు, గురుడుబిల్లి జైకిషోర్ 442వ ర్యాంకు, డోకులా శరణ్య 704వ ర్యాంకు, బొల్లు పార్థు 872వ ర్యాంకు, అల్లు కావ్యాంజలి 988వ ర్యాంకులతో పాటు వెయ్యిలోపు 6 ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులు ర్యాంకులు సాధించడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన వారిని డీజీఎం, డీన్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

మొక్కలతోనే పర్యావరణ సమతుల్యత | ఆర్జేడీ విజయభాస్కర్

పలు ప్రాంతాల్లో ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



పెందుర్తి ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న ఆర్జేడీ విజయభాస్కర్

పెందుర్తి, జూన్ 5: మొక్కలు నాటడంతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని ఆర్జేడీ విజయభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం పెందుర్తి ఉన్నత పాఠశాలలో గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు ఆర్జేడీ మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని దెబ్బతీస్తే ప్రళయం సృష్టిస్తుందన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ ముఖ్యమని పాఠశాల సిబ్బందికి సూచించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి హాజరైన సుమారు 200 మంది విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి ఆర్జేడీ బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం చిన్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, ఏపీసీ బోను శ్రీనివాసరావు, డిప్యూటీ డీఈవో సువర్ణ, ఎంఈవో మధుమూర్తి, సమన్వయకర్త బాబూరావు, జిల్లా సైన్స్ అధికారి కప్పల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం: పర్యావరణ పరిరక్షణ వ్యక్తిగత బాధ్యత అని పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అంగముత్తు మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో విశాఖ పోర్టు, నగర పరిధిలోని పలు సంస్థలను మమేకం చేసి పది లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు పోర్టు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోర్టు డిప్యూటీ చైర్మన్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.


పోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ అంగముత్తు

ఉక్కుటౌన్‌షిప్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్ అన్నారు. ప్లాంట్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన పర్యావరణ దినోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతుందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర పీసీబీ జాయింట్ చీఫ్ ఎన్విరాల్‌మెంటల్ ఇంజినీర్ కె.రమేశ్ మాట్లాడుతూ కాలుష్య నివారణకు, పర్యావరణాన్ని పెంచేందుకు ఉక్కు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. ఉక్కు డైరెక్టర్లు, పలువురు అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీఎస్ఈజెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పల శ్రీనివాస్ అన్నారు. దువ్వాడ వీఎస్ఈజెడ్‌లో బుధవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ ప్రాధాన్యం గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. వీఎస్ఈజెడ్‌ను గ్రీన్ జోన్‌గా తీర్చిదిద్దేందుకు అధిక సంఖ్యలో మొక్కలు నాటామన్నారు. కార్యక్రమంలో జేడీసీ రోషిణి అపరంజి కొరాటి, ఐఆర్ఎస్ అధికారి వరప్రసాద్ వర్మ, ఏడీ ప్రసన్న కుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: స్థానిక సత్రం జంక్షన్‌లో మహాత్మా గాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు వివిధ రకాల మొక్కలను పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అందరూ మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు కృషి చేయాలని కోరారు. అలాగే స్థానిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎర్రదిబ్బల ప్రాంతంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు మొక్కలను నాటారు. స్థానిక అభివృద్ధి కమిటీ ప్రతినిధులు బలిరెడ్డి సత్యనారాయణ, జగదీశ్, పి.పూర్ణచంద్రరావు, ఎం.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పెదగంట్యాడ శాఖాగ్రంథాలయాధికారి పీవీ రమణ కోరారు. గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా మన ప్రాంతం, గ్రామం పరిశుభ్రంగా ఉంటాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించగలమని అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం కుమారస్వామి అన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులతో పాటు పలువురు విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.


బండారు సత్యనారాయణమూర్తికి స్వీట్ తినిపిస్తున్న దృశ్యం

బండారుకు టీడీపీ శ్రేణుల అభినందన

పెందుర్తి, జూన్ 5: మాడుగుల ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని బుధవారం పెందుర్తికి చెందిన టీడీపీ శ్రేణులు సత్కరించి అభినందనలు తెలిపారు. పెందుర్తిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ వార్డు అధ్యక్షుడు వేగి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో బండారుకు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు దుశ్శాలువా కప్పి పూలమాల వేసి సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కరక దేవుడు, నాయకులు పీబీఎస్ఎన్ బుచ్చిరాజు, వేగి దివాకర్, కె.కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మను దర్శించుకున్న బండారు

వేపగుంట: వేపగుంట పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం ముత్యాలమ్మ అమ్మవారిని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు వేపగుంట, నాయుడుతోటకు చెందిన పలువురు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, నాయకులు బొబ్బర నరసింహనాయుడు, బాలాజీ రాము, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

గణబాబు నివాసంలో సంబరాలు


గణబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

గోపాలపట్నం, జూన్ 5: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గణబాబు వరుసగా మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించడంతో ఆయన నివాసంలో మంగళవారం రాత్రి టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గణబాబుకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

విష్ణుకుమార్‌రాజును కలిసిన బీజేపీ ‘గాజువాక’ నాయకులు


విష్ణుకుమార్‌రాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కరణంరెడ్డి

గాజువాక, జూన్ 5: ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ నుంచి బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించిన పి.విష్ణుకుమార్‌రాజును భారతీయ జనతా పార్టీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తాము పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు. నాయకులు శంకరరావు, రాజశేఖర్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలు తొలగింపు

కూర్మన్నపాలెం, జూన్ 5: జీవీఎంసీ 71 ,88 వార్డుల పరిధిలోని కాపు జగ్గరాజుపేట, పకీరుతఖ్యా, ఆటోనగర్‌లోని పలు కాలనీల్లో బుధవారం విద్యుత్ వైర్లపై వేలాడుతున్న చెట్ల కొమ్మలను సిబ్బంది తొలగించారు. విద్యుత్ వైర్లపై చెట్ల కొమ్మలు పడుతున్నందున తరచూ సరఫరా నిలిచిపోతున్నట్టు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో వాటిని తొలగించినట్టు సంబంధిత సిబ్బంది తెలిపారు.

సినిమా గైడ్

- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)
- **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)
- **లవ్‌మీ :** సంగం, గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **రాజుయాదవ్ :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **బాక్ :** వెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 27, టమాటా 44, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 24, బెండకాయలు 28, పచ్చిమిర్చి 52, కాకరకాయలు 42, బీట్‌రూట్ 28, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 32, క్యాబేజీ 20, క్యారెట్ 28, దొండకాయలు 18, బంగాళదుంపలు 28, అరటికాయ (పెద్దది) 7, అరటికాయ (చి)5, మునక్కాడలు (కిలో) 40, అల్లం (పాతది) 110, బరబటి 40, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 75, గోరుచిక్కుడు 34, దోసకాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 175, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 46, ఆగాకర 90, పొటల్స్ 32, కీరదోస 22, క్యాప్సికమ్ 62, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 32, చిలగడదుంపలు 38, కంద 64, దేముడు చిక్కుడు 54, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (కిలో) 120, కొత్తిమీర (పెద్ద కట్ట) 25, కొత్తిమీర (చిన్న కట్ట) 10, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 70, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	125
ఫారం ధర	--	145
విత్ స్కిన్	--	260
స్కిన్‌లెస్	--	270



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ రవిశంకర్ అయ్యన్నార్

వీఆర్ఎస్ నగదును పొదుపు చేసుకోండి

నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్

పెదగంట్యాడ, జూన్ 5: వీఆర్ఎస్ రూపంలో త్వరలో పొందనున్న ఆర్థిక మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ సూచించారు. పోలీస్ కమిషనరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదానీ గంగవరం పోర్టు వీఆర్ఎస్ నిర్వాసితులకు ఆర్థిక స్థిరత్వం అంశంపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గంగవరం పోర్టు యాజమాన్యం నుంచి త్వరలో అందుకునే వీఆర్ఎస్ మొత్తాన్ని బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం, మ్యూచివల్ ఫండ్స్‌లో పెట్టడం చేస్తే జీవితానికి భరోసాగా ఉంటాయన్నారు. వాటి నుంచి వడ్డీ రూపేణా నెల నెలా వచ్చే మొత్తాన్ని ఇంటి ఖర్చులకు, పిల్లల చదువులకు, ఆడపిల్లల వివాహానికి, ఇళ్లు నిర్మించుకునే సమయంలో వినియోగించుకోవచ్చన్నారు. ఎస్‌బీఐ విశాఖ బ్రాంచి సీనియర్ మేనేజర్ కదిరి ఎల్లాజీ, డిప్యూటీ మేనేజర్ మార్థినాలు బ్యాంకులో నగదు డిపాజిట్ చేయడం వల్ల వచ్చే వడ్డీల గురించి వివరించారు. ఒకటి, రెండు రోజుల్లో ఆలోచించుకుని తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని గంగవరం పోర్టు వీఆర్ఎస్ నిర్వాసితుల ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీపీ సత్తిబాబు, ఏసీపీ మోజేస్ పాల్, గాజువాక, న్యూపోర్టు శాంతిభద్రతల విభాగం సీఐ దాలిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేశ్‌ను కలిసిన పల్లా, గండి బాబ్జీ


లోకేశ్‌తో గండి బాబ్జీ.చిత్రంలో శ్రీభరత్ ఉన్నారు

గాజువాక, జూన్ 5: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన నారా లోకేశ్‌ను టీడీపీ గాజువాక శాసన సభ్యునిగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన పల్లా శ్రీనివాసరావు బుధవారం మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీని పల్లా శ్రీనివాసరావు సాధించడం గొప్ప విషయమని లోకేశ్ అభినందించారు. అదేవిధంగా లోకేశ్‌ను టీడీపీ విశాఖ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జీ కలిసి అభినందనలు తెలిపారు.

టీడీపీ కార్యాలయంలో సంబరాలు


గాజువాకలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, జూన్ 5: గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు విజయం సాధించడంతో ఇక్కడి టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ కేక్ కట్ చేసి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో పల్లా శ్రీనివాసరావును గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పాలన సాగుతుందని,అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాస్, గందం శ్రీనివాస్, మొల్లి ముత్యాలనాయుడు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: గాజువాకలో ఓట్ల సునామీ జోరులో ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. 87వ వార్డు వడ్లపూడి ఎన్టీఆర్ పార్కులో బుధవారం రాత్రి కూటమి విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నాయకులు విజయరామరాజు, సత్తిబాబు, రాజన్‌రాజు, శ్రీనివాసవర్మ, ఎం.రాము, కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: రాష్ట్రవ్యాప్తంగా కూటమి అఖండ విజయం సాధించడంతో బుధవారం బుధవారం పెదమడక ఆలయం వద్ద నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మోటూరి వెంకటరమణ, వి.రాము, నారాయణరావు, జి.అప్పారావు, సత్యనారాయణ, గంగరాజు, చిన్నారావు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్రంలో కూటమి అద్భుత విజయంతో సాధించడంతో అక్కిరెడ్డిపాలెంలో తెలుగు మహిళలు కేక్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కె.చంద్రావతి, ఎ.నాగమణి, ఎస్.సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు. అలాగే నాతయ్యపాలెంలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో నాయకులు కేకు కట్ చేసి స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గోపిశెట్టి గోపి, జి.మధులత, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడిలో భారీ వర్షం: సేదతీరిన జనం

అగనంపూడి, జూన్ 5: అగనంపూడి, ఉక్కు నిర్వాసిత గ్రామాలు, ఫార్మాసిటీ పునరావాస కాలనీలు, పరిసర ప్రాంతాల్లో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రెండు గంటలకు పైగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారులపై నుంచి వర్షపు నీరు ప్రవహించింది. గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలతో విలవిల్లాడిన ప్రజానీకం ఈ వర్షంతో సేద తీరారు. మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ ఉన్నప్పటికీ ఆ తర్వాత ఒక్కసారిగా మేఘాలు కమ్ముకుని వాతావరణం చల్లబడడంతో పాటు భారీ వర్షం పడింది. అయితే వర్షం వల్ల వారపు సంతకు వచ్చే కొనుగోలుదారులు స్వల్ప ఇబ్బందులకు గురయ్యారు. కాగా నిర్వాసిత కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో వర్షానికి మురుగు రహదారులపై పారడంతో స్థానికులు అవస్థలు పడ్డారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు


కప్పస్తంభం వద్ద గంటా శ్రీనివాసరావు, కుమారుడు రవితేజ

సింహాచలం, జూన్ 5 : వరాహ లక్ష్మీనృసింహస్వామిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. అప్పన్నను దర్శించుకున్న వారిలో అనకాపల్లి బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్,మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్,టీడీపీ భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, ఆయన కుమారుడు రవితేజ, మాడుగుల అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి ఉన్నారు. వారికి దేవస్థానం ఇన్‌చార్జి ఈవో రాధ, ఏఈఓ ఆనందకుమార్ ఆహ్వానం పలికారు. వారంతా కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్నాక అంతరాలయంలో అర్చకులు వారి గోత్ర నామాలతో పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు.

జగన్ రాజకీయాలు వదలి వ్యాపారాలు చేసుకోవాలి: గంటా

సింహాచలం, జూన్ 5: వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇకపై పూర్తిగా రాజకీయాలకు స్వస్తి పలికి తన వ్యాపారాలపై దృష్టిసారించుకోవాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సూచించారు. బుధవారం ఆయన సింహగిరిపై మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ఓటమికి కర్త, కర్మ, క్రియ జగనే అన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం చూపించారని విమర్శించారు. ప్రజల కోపాగ్నికి రాష్ట్రంలో ఏకంగా ఎనిమిది జిల్లాల్లో ఆ పార్టీకి ఒక స్థానం కూడా రాలేదన్నారు. అసెంబ్లీని కౌరవ సభగా మార్చి మూడుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన చంద్రబాబు పట్ల ప్రవర్తించిన తీరు, ఆరు నెలలు క్రితం అర్ధరాత్రి వేళ ఆయన్ను అరెస్టు చేయడం వంటి వాటి ఫలితమే నేటి ఎన్నికల్లో పరాజయానికి కారణాలుగా పేర్కొన్నారు.

విష్ణుకుమార్‌రాజుకి అభినందనలు



విష్ణుకుమార్‌రాజుకి పుష్పగుచ్ఛమిస్తున్న అభిమానులు, నాయకులు

సీతమ్మధార, జూన్ 5: ఎన్నికల్లో ఉత్తర నియోజకవర్గనుంచి 46 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజుకి పులువురు అభినందనలు తెలిపారు. సీతమ్మధారలో గల పార్టీ కార్యాలయం వద్దకు అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు.

సీబీఐ మాజీ జేడీకి దక్కని డిపాజిట్

ఉత్తర నియోజకవర్గంలో పోటీ చేసిన ఆయనకు లభించిన ఓట్లు 5,160



లక్ష్మీనారాయణ

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాప కులు వీవీ లక్ష్మీనారాయణ డిపాజిట్ కోల్పోయారు. ఆయనకు 5,160 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ నియో జకవర్గంలో బీజేపీ, వైసీపీ అభ్యర్థులు తొలి రెండు స్థానాల్లో నిలవగా, ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన వడ్డి శిరీష 5,311 ఓట్లు (ఆమెకు గాజు గ్లాసు గుర్తు కేటాయించరు) సాధించి మూడో స్థానంలో నిలిచారు.లక్ష్మీనారాయణనాలుగో స్థానంలో నిలిచారు.

ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాం

» నార్త్ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

సీతమ్మధార, జూన్ 5: ఎన్నికల్లో వైసీపీ ఓటమికి తమ ఏమరుపాటు కొంత కారణం ఉందని, అయినా ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. సీతమ్మధార పార్టీ కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమిపై విశ్లేషించుకుంటామని, విశాఖ అంటే తనకు ఎంతో ప్రేమ అని, నగర అభివృద్ధి కోసం తన పోరాటం ఆగదన్నారు. గత 25 ఏళ్లుగా తనకు రాజకీయాలు అంటే చాలా ఆసక్తి అని, ఇందులో భాగంగానే ప్రజా సేవ చేసేందుకు ఆరేళ్ల కిందట ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్టు చెప్పారు. కూటమి నాయకులు అధికారం కోసం వారు అవలంబించిన పలు ఆలోచనలు ఎన్నికల్లో ఫలించాయని, దానికి తోడు తమ పార్టీ ఏమరుపాటు ఈ ఓటమికి కారణం అయి ఉండొచ్చని భావిస్తున్నానని పేర్కొన్నారు. కూటమి తరపున గెలిచిన అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. తన వెంట నిలిచిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కూటమికి మరిచిపోలేని విజయం

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జీ..



మాట్లాడుతున్న గండి బాబ్జీ

డాబాగార్డెన్స్, జూన్ 5: ఈసారి ఎన్నికల్లో కూటమిది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మరిచిపోలేని విజయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు కూటమికి కనీవినీ విధంగా పట్టంకట్టారని, దీనిని చూసి వైసీపీ నాయకులు అర్థం కాని దుస్థితికి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఈ తీర్పును ప్రతి రాజకీయ నాయకుడు ఒక పాఠంగా తీసుకోవాలన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ, అక్కిరెడ్డి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న విశాఖపార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



సంబరాలు జరుపుకుంటున్న కూటమి నాయకులు,కార్యకర్తలు

కూటమి అభ్యర్థుల విజయంపై సంబరాలు

కంచరపాలెం: రాష్ట్రంలో కూటమి ఘన విజయం సాధించడంపై జీవీఎంసీ 56వార్డులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ కూటమి క్లీన్‌స్వీప్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.గత ఐదేళ్లుగా దోపిడీకి గురైన రా ష్ట్రం గాడిలో పడాలంటే కేవలం చంద్రబాబు, పవన్, బీజేపీతో సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు కోన రామచంద్రరావు, బాబూరావు, ప్రసాద్, సంతోష్, శంకర్ తదితరలు పాల్గొన్నారు.

పూర్ణామార్కెట్: దక్షిణ నియోజవర్గంలో కూటమి అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ ఘనవిజయం సాధించడంపై బుధవారం 39 వార్డు పరిధిలో పెర్రీ రోడ్డు, కోటవీధి, కన్నెయర్ బెల్ట్ ప్రాంతాల్లో టీడీపీ ముస్లిం మైనారిటీకి చెందిన నాయకుకు లడ్డూబాయ్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా శ్రీభరత్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంపై నాయకులు హర్షం వక్తం చేశారు. శ్రీభరత్ పోర్టు కాలుష్యం నుంచి కాపాడాలని కోరారు.

జగదాంబ కూడలి: నగరంలోని సీనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు జగదాంబ సాలిపేట వద్ద కార్యాలయంలో ఎంపీగా గెలుపొందిన శ్రీభరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ విజయం, కూటమి సారథులు చంద్రబాబు, పవన్, పురందరేశ్వరిలకు ఎన్నికల్లో భారీ మెజారిటీ రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో అభిమానులు స్వీట్లు పంచారు. సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు వేగిరా ధాకృష్ణ, దుక్కల మూర్తి గణపతి, డి.సత్యనారాయణ, ఎం శ్రీనివాసరావు (పులి), కె. శ్రీనివాసరావు, డి.యోగి, అప్పలరాజు, పూర్ణామార్కెట్ వర్తక సంఘం కార్యదర్శి గంగాడ గోవింద్ పాల్గొన్నారు.



సాలిపేటలో స్వీట్స్ పంచుతున్న ముస్లిం నేతలు

మర్రిపాలెం: రాష్ట్రంలో టీడీపీ కూటమి 164 స్థానాలు సాధించడంతో బుధవారం 53వ వార్డు మర్రిపాలెంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు అధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవం నిర్వహించారు. మాజీ కా ర్పొరేటర్ పొలమరశెట్టి నర్సకుమారి, టీడీపీ వార్డు అధ్యక్షుడు దస్తగిరి, కంచరాన శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న లోకేష్ రెడ్ బుక్ హోర్డింగ్స్

విశాఖపట్నం/ మ ర్రిపాలెం, జూన్ 5 : ఎన్నికల్లో టీడీపీ కూటమి 164 సీట్లు సాధించి చరిత్ర సృష్టించడంతో టీడీపీ వీరాభిమాని ప్రముఖ అవుట్‌డోర్ ప్రచార సంస్థ ఫోర్‌సైట్స్ అధినేత అడుసుమిల్లి సురేంద్ర నగరంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో రెడ్‌బుక్‌తో ఉన్న నారాలోకేశ్ ఫొటోతో భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేశారు. ఎంతో ఆక ర్షణీయంగా అర్థవంతంగా ఉన్న హోర్డింగ్స్ ఆయా రహదారుల్లో రాకపోకలు సాగిస్తు న్నవారిని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.



మర్రిపాలెం సమీపంలో ఏర్పాటు చేసి హోర్డింగ్

అరాచక పాలనపై ప్రజలు రాసిన స్క్రిప్ట్ ఇది

» జగన్ ఓటమిపై జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

సీతంపేట, జూన్ 5: మీ బిడ్డ మంచి చేస్తే ఓటు వేయాలని కోరిన ముఖ్యమంత్రి జగన్‌కు.. ఆయన పాలనలో మేలు చేకూరకపోవడంతో ప్రజంతా ఆయనను ప్రతిపతిపక్షంలో కూర్చోవడానికి కూడా అనర్హుడిగా తీర్పు ఇచ్చి తగిన గుణపాఠం చెప్పారని జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఎద్దేశా చేశారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. సిద్ధం పేరిట రూ.700 కోట్ల ఖర్చుతో హడావుడి చేసి చివరికి వైసీపీ నేతలు చతికిలపడ్డారన్నారు. ఇది.. దేవుడి రాసిన స్క్రిప్ట్ రాసిన స్క్రిప్ట్ కాదని.. వైసీపీ పాలనలో అరాచకాలకు బలైన ప్రజలు రాసిన స్క్రిప్ట్ ఆయన విమర్శించారు. ఒక్క ఛాన్స్ అని జగన్‌ను గద్దెనెక్కిస్తే.. కొండలు.. వాగులు.. గుంటలు.. భూములు కబ్జా చేశారన్నారు. ప్రజలను మోసం చేశారని అన్నారు. ఓట్లు వేసిన ప్రజలను హింసిస్తే ఏం జరుగుతుందో ఈసారి ఫలితాలు చూసి తెలుసుకోవాలన్నారు. వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేశారన్నారు. తమ అధినేత పవన్ కల్యాణ్‌ని కష్టపెట్టిన చోట వైసీపీకి సరైన గుణపాఠం చెప్పామన్నారు. రైతులకు ఇబ్బంది పెట్టే లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసే దిశగా అ డుగులు వేస్తామన్నారు.



మాట్లాడుతున్న మూర్తియాదవ్

ఉత్తరాంధ్రలో అసైన్డ్ భూ మాఫియాకి డాన్ సీఎస్ జవహర్ రెడ్డిపైనా విచారణ జరిపిస్తామన్నారు. బినామీలు అందరి సంగతి తెలుస్తామని ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో డీఆర్ఎం, రైల్వే అధికారులు



అక్కయ్యపాలెంలో మొక్కలు నాటుతున్న ఆర్‌జేడీ, డీఈవోలు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

» డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

» ఘనంగా పర్యావరణ దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 5: వాల్తేరు రైల్వేలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం డివిజనల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్టేషన్‌లో ప్రయాణికులకు క్లాత్ బ్యాగ్‌లను పంపిణీ చేసి, ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ సహజ వనరులను సంరక్షించాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రత్యేక అతిథిగా హాజరైన కృష్ణా విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి సుంకరి రామకృష్ణారావు ప ర్యావరణంపై ప్రసంగించారు. రైల్వే అధికారులతోపాటు జీవీఎస్ టీయూ, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, ఆర్‌జీయుకేటీ మాజీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ పాల్గొన్నారు.

కంచరపాలెం: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకుల్లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విశాఖపట్టణం పి.చిన్నారావు, స్టీల్‌ప్లాంట్ ఎల్&డీ సెంటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సోమయాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో డా.బీవీ. లక్ష్మణరావు, జేపీ రెడ్డి, దామోదర్, ప్రశాంతి, ప్రసాదరావుపాల్గొన్నారు.

జ్ఞానాపురం: స్థానిక సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి కె.మాణిక్యకుమారి సమక్షంలో విద్యార్థులు ఆవరణలో మొక్కలు నాటారు.

మురళీనగర్; 50వవార్డులోని వాకర్స్‌క్లబ్ సభ్యులు అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు శ్రమదానం చేసి పార్కుని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పల్లా.చంద్రమౌళి, కార్యదర్శి పి.చెల్వరాజు, కోశాధికారి జె.కూర్మారావు, ఉపాధ్యక్షుడు ఎ.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మానవ సేవే మాధవసేవ అసోసియేషన్ అధ్వర్యంలో మాధవధార కొండపైన ఆలయంలో చింత, వేప తదితర విత్తనాల బాల్స్ నాటారు. ఎస్. వరప్రసాద్, సభ్యులు ఉన్నారు.

సీతమ్మధార: ప్లాస్టిక్ రహిత ప్రపంచం కోసం కృషి చేస్తామంటూ విద్యార్థులతో సీతమ్మధార పీఅండ్‌టీ కాలనీలోని ఎన్ఎంసీహెచ్ జీవీఎంసీ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

అక్కయ్యపాలెం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్‌జేడీ బి.విజయభాస్కర్, డీఈఓ చంద్రకళ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాటారు. సమగ్ర శిక్ష పీవో శ్రీనివాసరావు, ఎంఈఓ రామారావు, బాలమణి, సెక్టార్ ఆఫీసర్లు గీత,లక్ష్మీ,అప్పలనాయుడు,భవిత కేంద్రం టీచర్లు జగదాంబ,శారద పాల్గొన్నారు.



కంచరపాలెం కెమికల్ కళాశాలలో..

సీతంపేట: పర్యావరణాన్ని కాపాడకుంటే మానవ జాతి మనుగడకే ప్రమాదమని నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.బాలమోహన్ దాస్ పేర్కొన్నారు. సీతంపేట రాజేంద్రనగర్‌లో ఓ కళాశాలలో సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై కవి సమ్మేళనం కార్యక్రమాని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ గాలి, నేల, నీటిని కలుషితం చేస్తున్నామన్నారు.

వైఎస్సార్ వ్యూపాయింట్ పేరు మార్పు

విశాలాక్షినగర్, జూన్ 5 : జీవీఎంసీ 9వ వార్డు సీతకొండ మలుపు ప్రాంతాన్ని గత ప్రభుత్వం వైఎస్సార్ వ్యూ పాయింట్‌గా మార్పు చేస్తూ బ్లాక్ స్టోన్‌పై బోర్డు ఏర్పాటు చేసింది. దీన్ని అప్పట్లో టీడీపీ, బీజేపీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించాయి. నాటి వైసీపీ ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా వైఎస్సార్ వ్యూపాయింట్ అంటూ నామకరణం చేసింది. తాజాగా కూటమి అధికారంలోకి రావడంతో కొందరు యువకులు అక్కడ అబ్దుల్ కలాం వ్యూపాయింట్ అంటూ ఫ్లెక్సీ అతికించారు. వైఎస్సార్ పేరును తొలగించి అబ్దుల్ కలాం అంటూ పెయింట్‌తో లెటర్స్ రాశారు. వ్యూ పాయింట్‌కి వచ్చిన సందర్శకులు ఈ విషయమై ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారు.



బోర్డుకి అబ్దుల్ కలాం పేరు ఉన్న ఫ్లెక్సీ

విశాఖ నేతలకు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీలు

» విశాఖలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌కు 5,04,247 ఓట్ల మెజారిటీ

» గాజువాకలో పల్లా శ్రీనివాస్‌కు 95,235 మెజారిటీ

» భీమిలిలో గంటా శ్రీనివాసరావుకు 92,401...



ఎం.శ్రీభరత్ పల్లా శ్రీనివాసరావు గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ టీడీపీ అభ్యర్థులు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీలు సాధించి రికార్డు సృష్టించారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ తన సమీప వైసీపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మీపై 5,04,247 ఓట్ల మెజారిటీతో గెలిచారు. శ్రీభరత్‌కు 9,07,467 ఓట్లు రాగా, ఝాన్సీలక్ష్మీకి 4,03,220 ఓట్లు లభించాయి.

అసెంబ్లీ విషయానికి వస్తే గాజువాక టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలో అందరి కంటే ఎక్కువ మెజారిటీ తెచ్చుకున్నారు. ఆయన 95,235 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై గెలిచారు. పల్లాకు 1,57,703 ఓట్లు రాగా అమర్‌కు 62,468 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆ తరువాత అధిక మెజారిటీ వచ్చిన వారిలో భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు రెండో స్థానంలో నిలిచారు. ఆయనకు 92,401 ఓట్ల మెజారిటీ లభించింది. గంటాకు 1,76,230 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు 83,829 ఓట్లు వచ్చాయి.

వార్ వన్ సైడ్

... 5వ పేజీ తరువాయి

ఉన్నారు. మరో రెండు స్థానాలు (విశాఖ దక్షిణం, పెందుర్తి)లో జనసేన అభ్యర్థులు పోటీ విజయం దక్కించుకున్నారు. విశాఖ ఉత్తర నియోజక వర్గం నుంచి బీజేపీ పోటీ చేసి ఆ సీటును తన ఖాతాలో వేసుకుంది. కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి పోటీ చేశాయి. విశాఖ పశ్చిమ నుంచి సీపీఐ అభ్యర్థి విమల, గాజువాక నుంచి సీపీఎం నుంచి జగ్గునాయుడు పోటీ చేసి ఓడిపోయారు. మిగిలిన ఐదు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసి ఒక్కరు కూడా పది వేల ఓట్లు సాధించలేకపోయారు. అంతా కలిసి 20,993 ఓట్లను తెచ్చుకున్నారు. స్వతంత్రులు అంతా కలిసి 61,062 ఓట్లను సాధించారు.

భీమిలిలో గంటాకు 63.34 శాతం

భీమిలి నియోజక వర్గంలో తెలుగుదేశం అభ్యర్థి గంటా శ్రీనివాసరావు రాష్ట్రంలో అధిక మెజారిటీతో గెలిచిన అభ్యర్థిగా రెండో స్థానంలో నిలిచారు. ఇక్కడ అధికారులు 2,78,235 ఓట్లను లెక్కించగా అందులో గంటా శ్రీనివాసరావుకు 1,76,230 ఓట్లు (63.34 శాతం) లభించాయి. అధికార పార్టీ వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 83,829 ఓట్లు (30.13 శాతం) దక్కించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి 5,147 ఓట్లు (1.85 శాతం) తెచ్చుకున్నారు. ఇతరులకు 13,029 ఓట్లు వచ్చాయి.

వెలగపూడికి 64.89 శాతం

విశాఖ తూర్పు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు విజయం సాధించారు. ఇక్కడ అధికారులు 2,03,494 ఓట్లు లెక్కింపునకు తీసుకోగా అందులో 64.89 శాతం అంటే 1,32,047 ఓట్లు వెలగపూడికి వచ్చాయి. వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు 61,170 ఓట్లు (30.06 శాతం) లభించాయి. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి 3,430 (1.69 శాతం), ఇతరులకు 6,847 ఓట్లు పడ్డాయి.

గణబాబుకు 60.13%

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పెతకంశెట్టి గణబాబు గెలిచారు. ఇక్కడ అధికారులు 1,51,008 ఓట్లు లెక్కించగా అందులో 60.13 శాతం ఓట్లు అంటే 90,805 గణబాబుకు లభించాయి. వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు 36.83 శాతం అంటే 54,998 ఓట్లు దక్కాయి. ఇక్కడ సీపీఐ నుంచి విమల పోటీ చేసి 999 ఓట్లు సాధించారు. ఇతరులకు 4,206 ఓట్లు వచ్చాయి.

'నార్త్'లో విష్ణుకుమార్‌రాజుకు 57.81 శాతం ఓట్లు

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా బీజేపీ నుంచి పి.విష్ణుకుమార్‌రాజు పోటీ చేసి విజయం సాధించారు. అధికారులు ఇక్కడ 1,88,208 ఓట్లను లెక్కించగా అందులో విష్ణుకుమార్‌రాజుకు 1,08,801 ఓట్లు (57.81 శాతం) లభించాయి. వైసీపీ అభ్యర్థి కేకే రాజుకు 61,267 ఓట్లు (32.55 శాతం) దక్కాయి. ఇదే నియోజకవర్గం నుంచి జైభారత్ నేషనల్ పార్టీ తరఫున మాజీ సీబీఐ అధికారి వీవీ లక్ష్మీనారాయణ పోటీ చేసి 5,160 (2.74 శాతం) ఓట్లు తెచ్చుకున్నారు. కాంగ్రెస్‌కు 4,252 ఓట్లు, ఇతరులకు 8,278 ఓట్లు లభించాయి.

వంశీకృష్ణకు 70.24%

విశాఖ దక్షిణంలో కూటమి అభ్యర్థిగా జనసేన నుంచి వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ పోటీ చేసి గెలిచారు. ఇక్కడ అధికారులు 1,39,328 ఓట్లు లెక్కింపునకు తీసుకోగా వంశీకి 70.24 శాతం అంటే 97,868 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేశ్‌కుమార్‌కు 33,274 ఓట్లు (23.88 శాతం) దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 3,940, ఇతరులకు 4,246 ఓట్లు వచ్చాయి.

పల్లాకు భారీ మెజారిటీ

గాజువాకలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ 95,235 ఓట్లతో గెలిచి రికార్డు సృష్టించారు. ఇక్కడ అధికారులు 2,34,329 ఓట్లు లెక్కించగా అందులో 67.3 శాతం అంటే 1,57,703 ఓట్లు పల్లా శ్రీనివాసరావుకు లభించాయి. వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు 62,468 ఓట్లు (26.66 శాతం), సీపీఎం అభ్యర్థి జగ్గునాయుడుకు 1.69 శాతం అంటే 3,970 ఓట్లు వచ్చాయి. ఇతరులకు 10,188 ఓట్లు పడ్డాయి.

పెందుర్తిలో పంచకర్లకు 65.01 శాతం ఓట్లు

పెందుర్తిలో కూటమి అభ్యర్థిగా జనసేన నుంచి పంచకర్ల రమేశ్‌బాబు పోటీ చేసి గెలిచారు. ఇక్కడ అధికారులు 2,30,144 ఓట్లు లెక్కించగా అందులో 65.01 శాతం ఓట్లు అంటే 1,49,611 ఓట్లు పంచకర్లకు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్‌కు 67,741 (29.43 శాతం) ఓట్లు దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 4,224 ఓట్లు, ఇతరులకు 8,568 ఓట్లు వచ్చాయి.

అమాత్యులు అయ్యేదెవరో?

... 5వ పేజీ తరువాయి

గెలిచారు. చంద్రబాబునాయుడుకు సన్నిహితులు. బీజేపీ కోటాలో ఆయనకు ఛాన్స్ వస్తుందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.

కేంద్ర మంత్రిగా శ్రీభరత్?

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 16 పార్లమెంటు స్థానాలను గెలుచుకుంది. బీజేపీకి మూడు, జనసేనకు రెండు దక్కాయి. మిగిలిన నాలుగింటిలో వైసీపీ గెలిచింది. ఎన్‌డీఏ భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వంలో చేరబోతోంది. బుధవారం సాయంత్రం ఢిల్లీలో జరిగిన ఎన్‌డీఏ పక్షాల సమావేశానికి తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి వర్గంలో చేరికపై చర్చ వచ్చినట్టు తెలిసింది. లోక్‌సభ స్పీకర్ పదవితో పాటు, రవాణా, గ్రామీణాభివృద్ధి, జలశక్తి, ఆరోగ్య శాఖలు కోరినట్టు ప్రచారం జరుగుతోంది. టీడీపీ అడిగిన శాఖలు లభిస్తే..అందులో రవాణా శాఖను విశాఖ ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిచిన శ్రీభరత్‌కు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. తొలిసారే పార్లమెంటుకు ఎన్నికైనా ...విద్యావంతుడు కావడంతో ఆయన పేరును పరిశీలనకు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

క్రాస్ ఓటింగ్ తక్కువే

... 5వ పేజీ తరువాయి

రాగా టీడీపీ తరపున గెలిచిన అసెంబ్లీ అభ్యర్థి గణబాబుకు 90,805 ఓట్లు వచ్చాయి. ఇక్కడ కూడా ఎమ్మెల్యే కంటే ఎంపీ అభ్యర్థికి 5,328 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. సహజంగా ఎంపీ అభ్యర్థి కంటే ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎక్కువగా ఓట్లు వస్తుంటాయి. ఈ పర్యాయం విశాఖలో సీన్ రివర్స్ అయి ఎమ్మెల్యేల కంటే ఎంపీ శ్రీభరత్‌కు 19,404 ఓట్లు ఎక్కువగా వచ్చాయి.

నీట్ ఫలితాలలో శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి

సీతంపేట, జూన్ 5: వైద్య విద్యకు సంబంధించి నీట్- 2024 ఫలితాల్లో శ్రీవిశ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ కళాశాల విద్యార్థులు కె.అభిషేక్ సూర్య 695 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 1686 ర్యాంక్, ఎం.శ్రావణి 690 మార్కులతో 1628 ర్యాంక్ సాధించినట్టు కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో 2000లోపు 2 ర్యాంకులు, 5000 లోపు 10 ర్యాంకులు, 10వేల లోపు 20 ర్యాంకులు, 120 మంది పైగా మెడికల్ సీట్స్ పొందే ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారన్నారు. 600 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 31 మంది ఉన్నారని తెలిపారు. నీట్ 2024 ఫలితాలలో అత్యంత ప్రతిభ చూపారని శ్రీవిశ్వ విద్యా సంస్థల చైర్మన్ ధర్మరాజు, డైరెక్టర్ వి.సూర్యనారాయణలు ఈ ఘనత సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక సిబ్బందిని అభినందించారు.



ర్యాంకర్లు మావూరి శ్రావణి అభిషేక్ సూర్య

టైకూన్ జంక్షన్ వద్ద రోడ్డు బ్లాక్స్ తొలగింపునకు టీడీపీ, జనసేన యత్నం

... 5వ పేజీ తరువాయి

రోడ్డుపక్కన పెట్టి వదిలేస్తే ప్రమాదాలు జరుగుతాయని, ట్రాఫిక్ లేనప్పుడు తామే తొలగిస్తామని చెప్పారు. అందుకు ముందుగా పోలీస్ ఉన్నతాధికారులకు లేఖ ఇవ్వాలని టీడీపీ, జనసేన నేతలకు సూచించారు. పవన్‌కల్యాణ్ వారాహియాత్రకు నగరానికి వచ్చినప్పుడు ఈ రోడ్డు బ్లాక్స్‌ను తొలగించాలని డిమాండ్ చేశారని, సీపీకి వినతిపత్రం కూడా అందజేశామని మూర్తియాదవ్ గుర్తుచేశారు. ఇప్పుడు అలా ఉండదని లేఖ ఇస్తే తామే తొలగిస్తామని పోలీసులు చెప్పడంతో సరేనంటూ...వారంతా వెనుతిరిగారు. ఆ తర్వాత పోలీసులు తాత్కాలిక బారికేడ్లతో జంక్షన్‌ను మూసివేయించారు. రెండు, మూడు రోజుల్లో వాటిని తొలగిస్తామని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌లో శ్రీభరత్‌కు 67.28% ఓట్లు

... 5వ పేజీ తరువాయి

1,099, వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనందకుమార్‌కు 623 ఓట్లు, సీపీఐ అభ్యర్థి అత్తిలి విమలకు 18 ఓట్లు, నోటాకు 16 ఓట్లు వచ్చాయి. అలాగే గాజువాకలో మొత్తం చెల్లిన ఓట్లు 3,307 కాగా, టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుకు 2,166 ఓట్లు, వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు 939, సీపీఎం అభ్యర్థి ఎం.జగ్గునాయుడుకు 139, నోటాకు 28 ఓట్లు వచ్చాయి. పెందుర్తిలో 3,901 ఓట్లు చెల్లగా...జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబుకు 2,692 ఓట్లు, వైసీపీ అభ్యర్థి అదీప్‌రాజ్‌కు 1041, కాంగ్రెస్ అభ్యర్థి పిరిడి భగత్‌కు 96, నోటాకు 40 ఓట్లు వచ్చాయి.

నీట్‌లో ప్రతిభ

- విశాఖ విద్యార్థులకు 322, 304, 360, 442 ర్యాంకులు

-1000లోపు పాతిక మందికి ర్యాంకులు

విశాఖపట్నం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన (నీట్-2024) పరీక్షలో విశాఖ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. నగరంలోని కార్పొరేట్ కళాశాలల్లో చదువుకున్న పలువురు విద్యార్థులు 500లోపు ర్యాంకులు సాధించారు. సుమారు పాతిక మంది వరకు 1000లోపు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. నగరంలో చదువుకుంటున్న ఎస్.పావని 322వ ర్యాంకు, డి.సూర్యచరణ్ 304, కిరణ్ రాజాన 360, జి.కిషోర్ 442, జి.రిజయ 528, బి.జయదీప్ 570, జె.మారుతి 623, ఆకాష్‌వర్మ 642, డి.శరణ్య 704, పార్థు 872వ ర్యాంకు సాధించారు. ఇంకా రెండు వేల ర్యాంకులోపు 100 మంది, రెండు నుంచి మూడు వేల ర్యాంకు మధ్య రెండు వందల మంది వరకూ ర్యాంకుల సాధించారు. నగరంలో శ్రీచైతన్య, నారాయణ, శ్రీవిశ్వ, ఆకాష్ తదితర కార్పొరేట్ సంస్థలలో చదివిన సుమారు ఐదారు వందల మంది మంచి ర్యాంకులు సాధించారని ఒక కార్పొరేట్ విద్యా సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపారు.

రూ. 38 లక్షలతో వసతిగృహాల ఆధునికీకరణ : కలెక్టర్

ఎంవీపీ కాలనీ, జూన్ 5 : జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహానికి రూ. 38 లక్షలతో సౌకర్యాలు కల్పించారు. ఈ పనులను కలెక్టర్ మల్లికార్జున బుధవారం పరిశీలించారు. ఎంవీపీలోని రైలు వసతి గృహాన్ని సందర్శించారు. విద్యా వసతి వికాసంలో భాగంగా ఇక్కడ ఆధునిక సౌకర్యాలు కల్పించారు. అలాగే ఎంవీపీ కాలనీలోని ఎస్సీ సంక్షేమ బాలుర వసతి గృహంలో సీఎస్సార్ నిధులు వినియోగించి తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు నిర్మించారు.

గోస్తనీ నదిపై పుష్కర ఘాట్

భీమునిపట్నం (రూరల్) జూన్ 5 : మండలంలోని నగరపాలెం వద్ద గోస్తనీ నదిపై భక్తులు స్నానాలు చేయడానికి వీలుగా పుష్కర్ ఘాట్ నిర్మాణానికి దివీస్ యాజమాన్యం శ్రీకారం చుట్టింది. ఈమేరకు గ్రామ సర్పంచ్ చాయా గౌతమి చంద్రశేఖర్ బుధవారం ఆ పనులకు శంకుస్థాపన చేశారు. ఘాట్ నిర్మాణానికి దివీస్ యాజమాన్యం సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో రూ 12, 85 లక్షల విడుదల చేసింది. ప్రస్తుతం తాత్కాలిక పద్ధతిలో ఉన్న ఘాట్‌కు మరమ్మతులు చేయడంతో పాటు దాన్ని విస్తరించి,ఎక్కువ మంది ఒకేసారి స్నానాలు చేయడానికి వీలుగా ఘాట్ నిర్మించనున్నారు. అలాగే నదిలోకి దిగడానికి గట్టుపై నుంచి మెట్ల నిర్మాణం, లైట్లు, రెయిలింగ్, స్నానాలు చేసిన వారు దుస్తులు మార్చుకునేందుకు గదుల నిర్మాణం కూడా చేపట్టనున్నట్టు దివీస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులతో పాటు దివీస్ ప్రతినిధులు శేఖర్‌బాబు, కనకరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'గ్లాసు' శాశ్వత గుర్తింపుపై హర్షం

మధురవాడ, జూన్ 5 : కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును శాశ్వతంగా ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఆ పార్టీ 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎన్నికల కమిషన్ ఒక రాజకీయ పార్టీకి శాశ్వత గుర్తు ప్రకటించాలంటే అసెంబ్లీ, లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల్లో పోలైన ఓట్లలో 6 శాతం రావలసి ఉంది. అలాగే కనీసం రెండు అసెంబ్లీ, ఒక పార్లమెంటు సీటు గెలవాలి. జనసేన ఈ రెండు నిబంధనలను అధిగమించడంతో గాజు గ్లాసు గుర్తును శాశ్వతంగా ప్రకటించారు.

మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

సింహాచలం, జూన్ 5 : భీమిలిలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్రంలో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో టీడీపీ నాయకులు బుధవారం వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహ, వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కొబ్బరికాయల ప్రధాన రాజగోపురం వద్ద వందలాది కొబ్బరి కాయులు కొట్టి మొక్కులు చెల్లించారు.

హెచ్‌బీ కాలనీలో నేలకొరిగిన చెట్టు

వెంకోజీపాలెం, జూన్ 5 : హెచ్‌బీ కాలనీ జంక్షన్‌లో బుధవారం మధ్యాహ్నం భారీ వృక్షం నేలకొరిగింది. ఆ సమయంలో అటువైపుగా ఎవరూ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. చెట్టు కొమ్మలు విద్యుత్ వైర్లపై పడడంతో మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 వరకు సరఫరాకు అంతరాయం కలిగింది. విద్యుత్ శాఖ, జీవీఎంసీ సిబ్బంది హుటాహుటీన నేలకొరిగిన చెట్టును తొలగించడంతో అటు ట్రాఫిక్‌ను, ఇటు విద్యుత్‌ను పునరుద్ధరించగలిగారు. చెట్టు విరగడంతో రెండు తోపుడు బండ్లు పాడయ్యాయి. కాగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, గాలులకు 15వ వార్డులోని శెట్టిబలిజ వీధిలో చెట్టు విరిగి నేలకొరిగింది. అయితే చెట్టు నేలపై పడకుండా అక్కడే ఉన్న కేబుల్ వైర్లపై పడింది. చెట్టు కింద నుంచే వాహనచోదకులు, పాదచారులు రాకపోకలు చేస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు భయపడుతున్నారు.

'చంద్రబాబు పాలనతోనే రాష్ట్రాభివృద్ధి'

సిరిపురం, జూన్ 5 : చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి దూసుకెళ్తుందని దివైజాగపట్నం ఛాంబర్ ఆఫ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ ఎం. సుదర్శనస్వామి, సెక్రటరీ రోలాండ్ విలియన్స్ తెలిపారు. బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏపీలో ఐటీ రంగం అభివృద్ధి చెందడంతో పాటు అనేక పరిశ్రమలు రావడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. కొత్తగా స్టార్టప్స్ ఇతరత్రా కంపెనీలు విశాఖకు వచ్చేలా కృషి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు.

సినిమా గైడ్

● **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)

● **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)

● **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)

● **లవ్‌మీ :** సంగం, గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

● **రాజుయాదవ్ :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక)

● **బాక్ :** వెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 26, టమాటా 34, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 24, పచ్చిమిర్చి 54, కాకరకాయలు 40, బీరకాయలు 38, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 35, క్యాబేజ్ 22, క్యారెట్ 38, దొండకాయలు 16, బంగాళా దుంపలు 27, అరటి కాయ (పె)6, మునక్కాడలు (కిలో) 36, అల్లం (పాతది) 156, బరబటి 36, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 100, పొటల్స్ 38, కీరదోస 24, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, క్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	125
ఫారం ధర	--	145
విత్ స్కిన్	--	260
స్కిన్‌లెస్	--	270



మాట్లాడుతున్న గంటా శ్రీనివాసరావు

జగన్ రాజకీయాలు వదలి వ్యాపారాలు చేసుకోవాలి

సింహాచలం, జూన్ 5 : వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇకపై పూర్తిగా రాజకీయాలకు స్వస్తి పలికి తన వ్యాపారాలపై దృష్టిసారించుకోవాలని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సూచించారు. బుధవారం ఆయన సింహగిరిపై మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఓటమికి కర్త, కర్మ, క్రియ జగనే అన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం చూపించారని విమర్శించారు. ప్రజల కోపాగ్నికి రాష్ట్రంలో ఏకంగా ఎనిమిది జిల్లాల్లో ఆ పార్టీకి ఒక స్థానం కూడా రాలేదన్నారు.అసెంబ్లీని కౌరవ సభగా మార్చి మూడుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన చంద్రబాబు పట్ల ప్రవర్తించిన తీరు, ఆరు నెలలు క్రితం అర్ధరాత్రి వేళ ఆయన్ను అరెస్టు చేయడం వంటి వాటి ఫలితమే నేటి ఎన్నికల్లో పరాజయానికి కారణాలుగా పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

భీమిలి ప్రజల అభిమానం మరువలేను

▸▸ భారీ మెజారిటీ అందించినందుకు కృతజ్ఞతలు

▸▸ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జూన్ 5 : తన పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఆరోసారి ఎన్నికల్లో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి వుంటానని మాజీ మంత్రి, భీమిలి కూటమి విజేత గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన బీచ్‌రోడ్‌లో వున్న పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండో అత్యధిక మెజారిటీ అందించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు వరుసగా ఆరుసార్లు ఎన్నికల్లో గెలుపొందారని, ఆయన తర్వాత డబుల్ హ్యాట్రిక్‌తో తాను ఉండడం ఎంతో ఆనందంగా వుందన్నారు. భీమిలి ప్రజలు సొంత కుటుంబ సభ్యుడిగా ఆదరించి, అభిమానాన్ని చూపించారని, అందుకు తగ్గట్టుగానే గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పెద్దల సమక్షంలో సమస్యలు తెలుసుకుని లోకల్ మేనిఫెస్టో హామీలు నెరవేరుస్తానని చెప్పారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానన్నారు. అరాచకం, విధ్వంసంతో అనుక్షణం భయపెట్టిన జగన్‌కి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కార్యక్రమంలో గంటా రవితేజ, మాజీ మంత్రి ఆర్ఎస్‌డీపీ అప్పలనరసింహ రాజు, కోరాడ రాజబాబు, పాసి త్రినాథ్ కుమార్, గంటా నూకరాజు, డీఏఎన్ రాజు, గాడు వెంకటప్పడు, గాడు అప్పలనాయుడు, యరబాల అనిల్ ప్రసాద్, అక్కరమాని వెంకటరావు, మాజీ ఎంపీపీ గోపిబాబు, గరికిన కింగ్, జనసేన నాయకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గంటాకు బీవీ రామ్ సత్కారం

చంద్రబాబు ముఖ్యమంత్రిగా విశాఖలో ప్రమాణ స్వీకారం చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ కోరారు. బుధవారం ఆయన బీచ్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో గంటాను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష మేరకు చంద్ర బాబు ఈ నిర్ణయం తీసుకోవాలన్నారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి అవకాశం ఉన్నంత వరకూ విశాఖలో ప్రమాణ స్వీకారం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య హవా



జి.రిజియ (528)



బి.జయదీప్ (570)



జె.మారుతి (623)

మద్దిలపాలెం, జూన్ 5 : నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య మెడికల్ అకాడమీ విద్యార్థులు తమ హవా కొనసాగించారు. జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో పావని 322వ ర్యాంక్, జి. రిజియ 528, జయదీప్ 570, మారుతి 623, ఆకార్ష్‌వర్మ 642, దీక్షితసాయి 1012, టి. రెష్మిత 1099, జె. నాగకార్తీక్ 1677, వై. సాయిశ్రుతి 1811, సీహెచ్ వేదాంత సంతోష్ 2156వ ర్యాంక్ సాధించారు. అలాగే 438 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించే ర్యాంకులు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కేవీ రమణ విద్యార్థులను డీన్స్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపక, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

నారాయణ విజయ కేతనం



విద్యార్థులను అభినందిస్తున్న డీజీఎం హనుమంతరావు, డీన్ రామలింగేశ్వరరావు

సిరిపురం, జూన్ 5 : నీట్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు మరోసారి విజయకేతనం ఎగురవేసినట్టు ఆ సంస్థ డీజీఎం హనుమంతరావు, డీన్ జి. రామలింగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 22 ఏళ్లుగా విశాఖపట్నంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలపై ఉంచిన నారాయణ అదే పంథాను కొనసాగిస్తూ ఈఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించిందని చెప్పారు. నీట్ 2024 ఆలిండియా ఫలితాల్లో వివిధ కేటగిరీల్లో విశాఖపట్నం నారాయణ విద్యార్థులు దేసిన సూర్యచరణ్ 304వ ర్యాంకు, కిరణ్ రాజాన 360వ ర్యాంకు, గురుడుబిల్లి జైకిషోర్ 442వ ర్యాంకు, డోకులా శరణ్య 704వ ర్యాంకు, బొల్లు పార్థు 872వ ర్యాంకు, అల్లు కావ్యాంజలి 988వ ర్యాంకులతో పాటు వెయ్యిలోపు 6 ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్థులు ర్యాంకులు సాధించడం వెనుక అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన వారిని డీజీఎం, డీన్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

లోకేశ్‌ను కలిసిన శ్రీభరత్, వంశీకృష్ణ



నారా లోకేశ్‌తో శ్రీభరత్, వంశీకృష్ణ, గండి బాబ్జీ

మద్దిలపాలెం,జూన్ 5 : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, జనసేన దక్షిణ నియోజకవర్గం విజేత వంశీకృష్ణ శ్రీనివాస్ మంగళగిరిలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను సత్కరించారు. అనంతరం వంశీకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో జనసేన పార్టీ పటిష్టకు కృషి చేస్తానని చెప్పారు. విశాఖలో వైసీపీ నాయకుల ఆక్రమణలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు.

అందుబాటులో బస్సు పాస్ కౌంటర్లు

ద్వారకా బస్‌స్టేషన్, జూన్ 5 : బస్ పాస్ కౌంటర్లు గురు, శుక్రవారం యథావిధిగా పని చేస్తాయని ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. బస్ పాసుల అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ ఆధునీకరించే పనుల దృష్ట్యా ఆ రెండు రోజులు సెలవని యాజమాన్యం ఇటీవల ప్రకటించింది. అయితే సాఫ్ట్‌వేర్ ఆధునీకరించే పనులు తాత్కాలికంగా వాయిదా పడడంతో ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్సు, మద్దిలపాలెం, ఎంవీపీ కాలనీ, మధురవాడ, గాజువాక, సింహాచలం, స్టీల్ సిటీ, వాల్తేరు, పెందుర్తిలోని కౌంటర్లు గురు, శుక్రవారం పని చేస్తాయని రీజనల్ మేనేజర్ అంధవరపు అప్పలరాజు తెలిపారు. బస్సు పాసుల వినియోగదారులు విషయాన్ని గమనించాలని కోరారు.

అతిసారపై అవగాహన

రామ్‌నగర్, జూన్ 5 : పిల్లల మరణాలకు కారణమైన వ్యాధుల్లో డయేరియా ఒకటని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు జీవీ గోపిచంద్ అన్నారు. బుధవారం ఆయన రామ్‌నగర్‌లోని లోటస్ పిల్లల ఆసుపత్రి ఆవరణలో పిల్లల్లో అతిసార వ్యాధిపై అవగాహన కల్పించారు.

బీసీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

సింహాచలం, జూన్ 5 : బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు విశాఖ జిల్లా గురుకుల పాఠశాలల కన్వీనర్, సింహాచలం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి సత్యారావు తెలిపారు. సింహాచలం, పెదనరవ, నర్సీపట్నం, అనకాపల్లిలోని బాలుర పాఠశాలల్లో, తానంలోని బాలికల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా మాత్రమే సీట్ల భర్తీ జరుగుతుందన్నారు. పరీక్ష ఈనెల 20న మధ్యాహ్నం 3 నుంచి 5.30 వరకు జరుగుతుందని చెప్పారు.



సీఎం రమేష్ దంపతులు

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం, జూన్ 5 : వరాహలక్ష్మీనృసింహస్వామిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. అప్పన్నను దర్శించుకున్న వారిలో అనకాపల్లి పార్లమెంట్ కూటమి అభ్యర్థి సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, భీమిలి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, ఆయన కుమారుడు రవితేజ, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిఉన్నారు. వారికి దేవస్థానం ఇన్‌చార్జి ఈఓ రాధ, ఆలయ ఏఈఓ ఆనందకుమార్ ఆహ్వానం పలికారు. వారంతా కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్న తరువాత అంతరాలయంలో అర్చకులు వారి గోత్ర నామాలతో పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అలాగే ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి వి. నరసింహ దంపతులు కూడా వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. వారికి ఏఈఓ ఆనందకుమార్ ఆహ్వానం పలికారు.





కప్ప స్తంభం వద్ద గంటా, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి దంపతులు

ఊరూ వాడా సంబరం



క్యాంపు కార్యాలయంలో వెలగపూడి రామకృష్ణబాబును అభినందిస్తున్న నాయకులు, కార్యకర్తలు

వెంకోజీపాలెం, జూన్ 5 : తూర్పు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అఖండ మెజారిటీతో గెలుపొందడంతో నాయకులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం 15వ వార్డు నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వార్డులో మొత్తం 15 వేలకు పైగా ఓటర్లు ఉండగా, అందులో 9 వేలు ఓట్లు నమోదు కాగా, 6 వేలు ఓట్లు వెలగపూడికి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, మళ్ల రవికుమార్, సీహెచ్ గోవింద్, అప్పలరాజు, కర్రి గౌరీ, వెంకటలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

వెలగపూడి కార్యాలయం వద్ద ...

ఎంవీపీ కాలనీ/ఆరిలోవ : వెలగపూడి క్యాంపు కార్యాలయం వద్ద విజయోత్సవం సందడి నెలకొంది. ఉదయం నుంచీ వివిధ వార్డులు, ప్రాంతాల నుంచి భారీగా జనం వచ్చి వెలగపూడిని అభినందించారు. పూల గుచ్ఛాలు ఇచ్చి శాలువలతో సత్కరించారు. 12 వార్డు ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడె పట్టాభిరాం ఆధ్వర్యంలోనూ నాయకులు వెలగపూడికి అభినందనలు తెలిపారు. అలాగే వెలగపూడి గెలవడంతో 9వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి బుడుమూరు గోవింద్. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు హనుమంతవాక జంక్షన్‌లో ఉన్న హనుమాన్ విగ్రహానికి క్రేన్‌తో గజమాల వేసి, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గాడి సత్యం, బాదరు బాలరాజు. గెడ్డవలస వెంకటరావు, దేవుడమ్మ, నూకరత్నం, లక్ష్మి పాల్గొన్నారు.

28వ వార్డులో ...

మహారాణిపేట : ఎమ్మెల్యేగా వెలగపూడి రామకృష్ణబాబు, ఎంపీగా శ్రీభరత్ అత్యధిత మెజారిటీతో గెలవడంతో రామ్‌నగర్‌లో నాయకులు సంబరాలు నిర్వహించారు. టీడీపీ వార్డు ఇన్‌చార్జి నక్కా కనకరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్మార్గపు పాలన నుంచి విముక్తి

పెదవాల్తేరు : వైసీపీ దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని టీడీపీ యువ నాయకుడు చిన్నపిల్లి నరేంద్ర అన్నారు. బుధవారం పెదవాల్తేరులోని చిన్నిపిల్లి వీధిలో నరేంద్ర ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల్లో కూటమి రికార్డు స్థాయిలో విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజల ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమన్నారు. చంద్రబాబు, వెలగపూడి సారధ్యంలో తూర్పు నియోజకవర్గం ప్రగతి పథంలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి, ఆనంద్, తారక్, తదితరులు పాల్గొన్నారు.

గంటాకు అభినందనలు

కొమ్మాది : జీవీఎంసీ ఆరోవార్డు టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోవార్డు నుంచి 10 వేల మెజారిటీ రావడంతో గంటా నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, గరె గురునాథ్, విజయ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి విజయదుందుభి మోగించడంతో ఆరో వార్డు టీడీపీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరె గురునాథ్, నాయకులు సర్వదేవుళ్లు, వర్మ, షేక్ సుభాని పాల్గొన్నారు.

రామాలయం వీధిలో...

విశాలాక్షినగర్ : తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు భారీ మెజారిటీతో గెలవడంతో టీడీపీ నాయకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రామాలయం వీధిలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు, నాయకులు వేజెళ్ల సుబ్బరాజు, రాజా, వెంకన్న, శివ, కిలారి అప్పలరాజు, శివకేశవ రెడ్డి, ఉషా, ఎస్. లక్ష్మి, సీతా, సరస్వతి, పద్మావతి, లీలా, ప్రభ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : తగరపువలస 1వ వార్డు తెలుగు యువత నాయకులు గంటాను కలిసి అభినందించారు. ఈ మేరకు వారు గంటా చిత్రాన్ని ఫొటో ఫ్రేమ్‌గా తయారు చేయించి బహూకరించారు. కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గంటాకు అభినందనలు తెలుపుతున్న నాయకులు



పెదవాల్తేరులోని రామ్‌నగర్‌లో వేడుకలు



కేక్ కట్ చేస్తున్న 9వ వార్డు టీడీపీ నాయకులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



కేంద్ర కారాగారంలో మొక్కలు నాటుతున్న అధికారులు

భీమునిపట్నం (రూరల్), జూన్ 5 : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం దాకమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా హెచ్ఎం నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక్కొక్క మొక్క నాటి దాని సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈమేరకు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

తగరపువలసలో ర్యాలీ

తగరపువలస : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బంగ్లామెట్ట పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పర్యావరణాన్ని కాపాడవలసిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. అప్పలరాజు, ఎన్. రమేష్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన చిన్నారులు

ఎంవీపీ కాలనీ : పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్న నినాదంతో 18 వార్డులో ప్రభుత్వ మత్స్యకార పాఠశాల ఆవరణలో చిన్నారులు మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్మార్ట్ సిటీ కన్జుమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి భాస్కరరావు, పాఠశాల హెచ్ఎం సత్యవేణి పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో వక్తలు

కేంద్ర కారాగారంలో...

ఆరిలోవ : కేంద్ర కారాగారం ఆవరణలో జైలు అధికారులు, ఖైదీలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎల్ అండ్ టీ వైజాగ్ ప్రొడెక్షన్ జీఎం కె. శ్రీవత్సవ, జైలు సూపరింటెండెంట్ కిషోర్‌బాబు మాట్లాడుతూ పండ్ల మొక్కలను నాటడం వల్ల పక్షులకు ఆహారం లభించడంతో పాటు మంచి ఆక్సిజన్ వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జైలు డెప్యూటీ సూపరింటెండెంట్లు రామచంద్రరావు, కమలాకర్, ఇండియన్ నేవీ రిటైర్డ్ అడ్మిరల్ ఎస్‌పీ శ్రీవత్సవ పాల్గొన్నారు.

జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో...

సాగర్‌నగర్ : రుషికొండ వాడపాలెం జెడ్‌పీహెచ్ఎస్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం షైలపల్లి త్రినాథరావు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే గో గ్రీన్-నో ప్లాస్టిక్ నినాదంతో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రుషికొండ బ్లూఫ్లాగ్ బీచ్‌లో బీచ్ క్లీనింగ్, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకాభివృద్ధిశాఖ అధికారిణి జ్ఞానవేణి, డీఎల్‌సీ మెంబర్ ఆఫ్ డిసబిలిటీ కావ్యపూర్ణిమ, సన్ ఇంటర్నేషనల్ ఫుడ్‌క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ సభ్యులు పాల్గొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోనూ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ కె. వేదవతి పాల్గొన్నారు.



రుషికొండ బీచ్‌లో జరిగిన వేడుకలో పర్యాటక శాఖాధికారులు

పోర్టు ఆవరణలో..

విశాఖపట్నం : పర్యావరణ పరిరక్షణ వ్యక్తిగత బాధ్యత అని పోర్టు అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన పోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ

సిరిపురం : పర్యావరణానికి విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకున్నప్పుడే కాలుష్యాన్ని పూర్తిగా నివారించగలమని వక్తలు పేర్కొన్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఇస్కాఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య వి. బాలమోహన్‌దాస్, ఇస్కాఫ్ అధ్యక్షుడు సుకుమారన్, సామాజికవేత్త సన్‌మూర్తి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎం. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అధికార యంత్రాంగం పాలుపంచుకొని ప్రజలకు మేలైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో మూర్తి, ఎస్. ప్రభాకర్, యు. అప్పలరాజు, ఎం. మధుమతి, సత్యవతి, రాంప్రభు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ నేవీ ఆధ్వర్యంలో..

విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ నేవీ వివిధ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టింది. సాగరతీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్, పాలిథిన్ ఇతర వ్యర్థాలను సేకరించింది. అలాగే నేవల్ స్టేషన్ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో నేవీ అధికారులు, సిబ్బంది. పాల్గొన్నారు.